శ్రీ మదుమా మల్లేశ్వర శతకము

Sl.no. 299

13258

శ్రీ

శ్రీమదుమామహేశ్వర శతకము.

[illegible]

MADRAS

[illegible]

వి ష్ణు [illegible] శ్రీ రామయ్యచే

రచియింపఁబడెను.

[illegible] 1000 [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

1913.

[illegible] [illegible] 0—6—0 [illegible]

ప్రతిక

నేనీశతకమును కల్యాది 4996 సమన్మథసం॥ చైత్రమాసము న ననంగా ఆ 1895 సంవత్సరమున ముగించితిని. దీనిని శ్రీరాజాశ్రీ మద్వేంకట విజయగోపాల మహీపాలసార్వభౌమ యశోభూషణభూషితాలంకారముక్తావళీ ప్రముఖానేక లక్షణగ్రంథరచనా విచక్షణులును, శ్లేషయమక చక్రవర్తి బిరుదాంకితులునగు బ్రహ్మశ్రీ శ్రీ చావలి రామశాస్త్రులుగారు సమగ్రముగాఁ బరిశీలించిరి. నాటనుండియు దీని నచ్చొత్తించుటకుఁ బ్రయత్నించుచుంటిని. గానియీప్రాంతమందలి ముద్రాయంత్రములలో నిందుండు గర్భితవృత్తప్రయుక్తములగు పుష్పమాలికాది బంధముల నుద్ధారములతో దర్శింపఁజేయుటకుఁజాలిన పరికరములు లేమిం జేసి ద్రవ్యబాహుళ్య మభిలషించుటచే దాని సమకూర్చఁజాలకయుఁ బ్రయత్నపూర్వకముగ వ్రాసిన నిందలిబంధంబు లదర్శనీయంబులు గావింపంజాలకయు నింతకాలముపేక్షించితి—

ప్రకృతమున నేను రచించుచున్న శ్రీజానకీమనోహరంబను ప్రబంధమునందున దీనిగూర్చి యిట్లువ్రాసితి—

సీ. ఒకవంక భారతీ ♦ ప్రకటలీలాగాన
కలనాదగతి కంద ♦ ములు సెలంగ
నొకవంక శ్రీరమా ♦ సుకరాబ్జమిళితాళి
కలరావగీతసం ♦ గతులు మించ
నొకవంక శతధృతి ♦ ప్రకరతాళధికద్ధి
కార్భటీప్రవృ ♦ త్తౌఘమలర

రౌకవంక పంకజాక్షకరాంచలమృదంగ
గతులసీసతతసుగంధమధుర

గీ. సలలితమహానటనటనచలదుదార
పదపదభ్రమబంధగర్భగతరంగ
మనఁగశతకమ్మొకటిజేసి యయ్యుమామ
హేశ్వరునిపాదములకు సమర్పించినాఁడ.

దీనివలన నీశ్వరుడిందు నృత్యము సలుపుచున్నట్లు గనుపించు చున్ననునియ్యది సర్వమతసమ్మత మగుటకుగా నుద్దేశించి శ్రీమదనంత కళ్యాణగుణార్ణవుండగు శేషశాయి దశావతారవిశేషంబులను శ్లేష రూపమున నుడివియుంటిగావున దీని నెల్లరు భక్తిరస పరాయత్తులయి యాదరింతురుగాత —

దీనియందర్థతాత్పర్యములు సులభముగాఁ దెలిసికొనుటకు మద్గురువర్యులగు బ్రహ్మశ్రీశ్రీ కంభంపాటి సుబ్బరాయశాస్త్రిగారచ్చటచ్చట లఘుటీకయును వ్రాసిరి.

ఇది కేవలభక్తిరస ప్రధానవిరచితమగుటం జేసి దీనియందలి దోషంబులు క్షమింపఁ బండితులకు విధేయుఁడ —

దీనికి మా మేనల్లుఁడు పిన్నమరాజు బలరామకవి ప్రథమ ప్రేరకుఁడై యుండె.

ఇట్లు, బుధజనవిధేయుఁడు,

విష్ణు శ్రీరాములు.

తప్పొప్పుల పట్టీ

పేజీ.	పద్యం.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	5	6	గురువులకు	గుకవులకు
3	6	2	వెభవ	వైభవ
3	3	6	హర! రాజహర	హరనగరాజహర
7	22	2	గుర్తుభక్తి	గురుభక్తి
7	22	5	గాంచితౌర	గాంచిరౌర
8	24	3	మదందే	మందదే
8	24	4	లలితదీప్రిసాధన	లలితధీప్రసాధన
8	25	6	నెఱప	నెఱపు
10	35	6	గరువు	గఱువు
10	35	6	వచియింపుము	వచింపుము
13	44	2	నెలరాల	నెలఱాల
			మగనాల	మగఱాల
16	55	6	తుదముట	తుదముట్ట
18	63	3	నిరకరంజ	నికరంజ
19	66	6	వేగవేగ	వేవేగ [సనుటం
22	77	4	నెఱయర్	నెఱయర్. [పూర్తిగా
23	80	4	జ్వాలధారా	జ్వాలద్ధారా
24	82	1	హంహంభజే	హంభజే
27	94	4	సమన్నునేను	సమన్నున్నేను
32	96	6	టీకలో బ్రిహా	(బ్రహ్మ
35	100	8	చంద	చంద్ర

పేజీ.	పద్యం.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
35	101	10	రదకర	దరకర
36	101	4	ఫుమాశ్చైశ్త్ర	పుమాంశ్చైసత్ర
36	101	6	గవాశ్వానే	గవాశ్వాసే
26	101	7	హేవరక్స్నతి	హేవర, కృతి
36	101	8	(టీ)పొదలుᳲ,అన్నుᳲ	పొదలు ; మన్నుᳲ
36	102	4	భానభావా	భావభవా
36	102	5	గరమునన్ను,గృ	గరమునను, గృ
37	102	6	భవాసువి	భవాశువి
37	102	6	అశు	ఆశు
37	102	8	భద	భద్రి
38	104	2	విహృద్య	తిహృద్య
45		2	రెద్ధాండురములు	గెండుద్వారములు

శ్రీరామసహాయము.

శ్రీశారదాంబాయై నమః.

OFFICE OF THE REGISTRAR OF ...
REGISTERED
27 MAR 1914
MADRAS

శ్రీరస్తు.

అవిఘ్నమస్తు. శుభమస్తు.

శ్రీమదుమామల్లేశ్వర శతకము.

శ్రీమదుమామల్లేశ్వరస్వామినే నమః.

సీ. శ్రీమద్గిరీంద్రక ♦ న్యామనోహర! భవ త్సేవావిభూతిచే ♦ ది విజసింధు । భంగఘుమంఘుమా ♦ భంగశుంభద్రివస్ఫూర్తి శ్రీశం కర ♦ మూర్తి యనంగఁ । దోఁచు శ్రీమచ్ఛంక ♦ రాచార్యయతివర్యుఁ డుల్లాసమున మది ♦ పల్లవింపఁ । దొల్లి దాఁ బల్కిన ♦ యల్లశివానంద లహరీమహార్ధస ♦ న్నహనపటిమ ॥ గీ. శతక మొక్కటి రచియించి ♦ ప తక మనఁగ నీకు నర్పింతుఁ గైకొను ♦ నీలకంఠ! గిరిసుతాకాంత! విప్ర త్రి ♦ పురనిశాంత! భానుసంకాశ! మల్లేశ! ♦ భవ! మహేశ!. 1

సీ. జలదంపుసిరిసొంపు ♦ గలపెంపు నెఱిగింపు మురిపెంపు శిరమున ♦ ముద్దుగులుక । వనమాలమునఁ గ్రాలు ♦ నునుడాలు గలమేలు కమలంబు కరమునఁ ♦ గళుకుఁజూప । దళజాలముల మేల ♦ ములజాలఁగ నుఁదోలు వనజభంజనమహాం ♦ బకము లలర । మరుసంపదలసొం పఁ ♦ మరఁ బెంపగలయింప లరుచిత్రకపరిభ ♦ లరుదుగొలుప ॥ గీ. సామి తోడ నభేదవే ♦ షస్వరూప । మున వెలయుగౌరి సుముఖఁ ♦ జోరిచుఁ

గాత । గిరిసుతాకాంత! విప్రర్షి♦పురనిశాంత! । భానుసంకాశ! మల్లే
శ!♦భవ! మహేశ!. 2

సీ. శరదిందుకర కుంద♦శరబృంద మందార చందనవర్ణ యే♦యిందు
వదన । సురకాంత మకుటాంత♦హరికాంత మణికాంతి నీరాజితాంఘ్రి
యే♦నీలవేణి । శుకదండవర మండ♦నకరండ మండిత కరపుండరీక యే♦కం
జనయన । సురసింధుజ సగంధ ♦ సుకబంధ జాంధో మ రాళసింధుర
యే కి♦సాలపాణి॥ గీ. యట్టి శ్రీవాణి నాదుక♦హ్వాంచలమున । నిలిచి
కృతినిర్వహణశక్తి♦నెఱపుగాత । గిరిసుతాకాంత! విప్రర్షి♦పురనిశాం
త! । భానుసంకాశ మల్లేశ!♦భవ! మహేశ!. 3

సీ. ప్రణుతింతు హవ్యభు♦గ్గణనాథు గణనాథు గణనాతివేలస♦ద్గు
ణనికాయు । స్తుతియింతు పార్వతీ♦సుకుమారు సుకుమారు సుకుమార
శకల మో♦దక మహాశి । వినుతింతు లసదవి♦ఘ్నునిదాను ఘనదాను
ఘనదానవవిభంగ♦కరణధుర్యు । మదినెంతు నిజభక్త♦మందారుమం
దార మందారమాలికా♦మహితవక్షు॥ గీ. దలఁతుఁ "గృతి కంతరా
యము♦ల్దవులకుండ । మనుపు" మనుచును ననిచిన ♦ మనముతోడ ।
గిరిసుతాకాంత! విప్రర్షి♦పురనిశాంత! । భానుసంకాశ! మల్లేశ!♦భవ!
మహేశ!. 4

సీ. తారకమంత్రదు♦స్తరనాగవల్మీకు వాల్మీకు పదముల♦మే
ల్మిఁదలఁతు । పంచమామ్నాయప్ర♦పంచవాణీరాసు । వ్యాసు సద్గు
ణమణి♦వ్యాసుఁ దలఁతు । కమ్రపదార్థసం♦ గ్రహచాతురీచోరుఁ
జోరుసుధాభవ♦చోరుఁ దలఁతు । హృదయసారససమా♦హితమురజి
ద్బాణు । బాణు సద్విదితపు♦రాణుఁదలఁతు॥ గీ. దెనుఁగుకవులకు
మనమున♦వినతులిడుదు । గురువులకు నొక్కదండంబుఁ ♦ గుదురుపర
తు । గిరిసుతాకాంత! విప్రర్షి ♦ పురనిశాంత । భానుసంకాశ! మల్లే
శ!♦భవ! మహేశ!.

సీ. శ్రీమత్సురాపగా ♦ శ్రితజటాసంతాన సంతాన కుసుమ
రా♦జత్సపర్య! । పర్యంచితారిష్టి ♦ భవకంధిపాతాళ పాతాళరాట్త
ల్ప ♦ శాతబాణ। బాణాసురమనోంబు ♦ భవరంగ సారంగ సారంగర
మ్యాలం♦ఘనకరాబ్జ! । అబ్జాబ్జజాబ్జాంబ♦కాబ్జాబ్జభాస్వర! భాస్వర
హారిశుచి♦భాసురాక్ష!॥ గీ. అక్షయానందరూపవి♦హారదక్ష! । దక్ష
మఖశిక్షణాక్షీణ♦రూక్షవీక్ష! గిరిసుతాకాంత! విశ్వర్క్ర♦పురనిశాంత!
భానుసంకాశ! మల్లేశ!♦భవ! మహేశ!. 6

సీ. నతధనూద్ధతవిధో ♦ చిత మేరునగరాజ! నగరాజహార
స♦న్నహానసుహిత! । హితమహోన్నతగుణా ♦ ద్భుతదివ్యపరిబర్హ
పరిబర్హతిలకశో♦భావిలసిత! । సితనుతద్యుతివృషా ♦ యితరమ్యవృష
రాజ♦వృషరాజవిస్మయ ♦ భేదవిత్తత! । తతలసన్నుతమహా♦హితభా
వహార్యత్క్ష హార్యక్షరూక్షశౌ ♦ ర్యప్రభావ!॥ గీ. భావభవగర్వకీచ
క♦దావకీల! । కీలనామ! పరంధామ♦శీలకామ!. గిరిసుతాకాంత. 7

సీ. ధీరారిఘనవార ♦ వారాహసద్ధరహీరాగ్రశౌర్య! జో♦హా
రు నీకు । హారాంబుభవ, తార ♦ తారాశరత్సార సారాతిదేహ!
జో♦హారు నీకు । వేలాతిలయకాల ♦ కాలాభరణహాల హాలాశనా
ద! జో ♦ హారు నీకు । క్రూరాసురవిహార ♦ హారానుపమవీర వీరా
త్మజాత జో♦హారునీకు॥ గీ. నసురసంహార! దురితాప♦హార! గిరి
వి। హార! రాజహార! జో♦హారు నీకు॥ గిరిసుతా. ౮

సీ. సారంగధర!మిత్ర♦ సారంగధరచక్ర! సారంగరూపరా♦
క్షసవిపక్ష! । రజితభూధరచాప! ♦ రజితభూధరదీప రజితాయితభు
జంగ♦రాజవక్ష! । గాంగేయనుతధామ! ♦గాంగేయనుతవామ లీ
లావినోదాను ♦ కూలహృదయ! । ప్రహ్లాదగురుదేహ! ♦ ప్రహ్లాదగు
రుదాహ కోత్తుంగపూజాక ♦ రోత్తమాంగ!॥ గీ. సకలసురగణము

నిగమ♦ప్రకటవిమల । హృదయఘనపంజరశుకుంత! ♦ హృతకృతాం
త!. గిరి॥ 9

సీ. నగరాజభూషాయ ♦ ఖగరాజపోషాయ భసితవేషాయ
తు♦భ్యన్నమోస్తు । సుగుణాలవాలాయ ♦ శుచిమూలఫాలాయ భవ్య
లీలాయ తు♦భ్యన్నమోస్తు । హరిశాతబాణాయ ♦ కరసంభృతేణాయ
వనధితూణాయ తు♦భ్యన్నమోస్తు । కనకాద్రిచాపాయ ♦ వినుతస్వ
రూపాయపరమకృపాయ తు ♦ భ్యన్నమోస్తు॥ గీ. ప్రచురచంద్ర
కలాప! తు♦భ్యన్నమోస్తు। అఖిలసంపత్కలాప! తు♦భ్యన్నమోస్తు.
గిరి॥ 10

సీ. కరుణామృతాసార ♦ భరితాననేందు మండలముతోహ
రినీల♦గళముతోడ । వరహీరమణిహార♦సురుచిరాస్తోకమా నురము
తోఁగమలభృ♦త్కరముతోడ। ఘనసారసారసా♦కరమందహాససుం
దరముతో శశి లస♦చ్ఛిరముతోడ। భృంగీశ్వరముఖైక♦విహితసత్ప
రివార జనముతో వృషభవా♦హనముతోడ॥ గీ. వచ్చి నను మె♦
చ్చి దయహెచ్చ♦వర శుభంబు । లిచ్చి కరుణింపు ముదుగనీ♦యిం
పునింపు. గిరి॥ 11

సీ. తొలుదొల్త ననిమిష♦స్తుతరూపమున నాఁడి కూర్మిసతీ
గోష్ఠిఁ♦గోరి కూడి। సకలలోకమనోజ్ఞ ♦ సౌకర్యమున మించి ప్ర
హ్లాదవరదవి♦భ్రమముఁ గాంచి। వామనాకారాత్మ♦జామలస్థితిఁ బొ
ల్చి పరశుభాంచితనై శి♦వంబు దాల్చి। పౌలస్త్యమదనాగ ♦ పం
చాస్యరుచిఁజూపి। బలగూఢికరిపురం ♦ బెలమిఁజూపి॥ గీ. బుద్ధతను
వృషవాహన ♦ మునఁ జెలంగి। హరిసమప్రతిభా స్ఫూర్తి♦ నమరి
తౌర!. గిరి॥ 12

సీ. కరిరాజవరదవై ♦ ఖరులచే నొప్పారి సారంగహరణప్ర♦
శస్తి మీఱి। పౌలస్త్యనకమిత్ర♦భావంబుచే మించి మైత్రికి స

త్యంతమైత్రిఁ జూపి । పుణ్యజనామోద♦ములనెల్లఁ దొలిగించి యవ
నిలోఁ దరకరుం♦డనఁగ నెగడి । లలితవిశ్వామిత్ర♦ లసదిష్టములు
గూర్చి రాజమండలకళా ♦ రాజిదిగిచి॥ గీ. నీకనిష్టంబు లెప్పుడు♦
నెఱపుహరికిఁ । గడుబ్రియుఁడవైతి వౌర! భ ♦ క్తపరతంత్ర!
గిరిసుతాకాంత॥ 13

సీ. మలలపై బలిమిచే♦ మెలఁగుబల్పులులరా దొరఁజీఱి ద
రిఁజేరి♦తునుకువాని । మదముమై కొదమతు♦మ్మెదలబల్ రొద లా
ను మదపుటేనుంగు మే♦న్జిదుమువాని । గొసబుమై వనులలోఁ♦దనరు
పుమేల్మిను జింకఁ బసమీఱఁ గేల్గ బుట్ట♦బట్టువాని । మొఱకులౌక
ఱకుబ♦ల్పుఱుకుకట్లుఱుకరా పాఁలదోరి నాగఁ♦బరగువాని॥
గీ. క్రూరసంసారగహనసం♦చారములకుఁ। దొడుపడఁగోరితిని లేర♦
దురితదూర!. గిరి॥ 14

సీ. పూర్వపుణ్యాచలం♦బునఁ దోఁచు ననఘుని నతులసం
పూర్ణక♦ళాత్ము విమలు । నఖిలసద్గణసేవి♦ తానూనవైభవు నమృ
తస్వరూపిమై♦యలరునలఘు । నిఖిలతమోజాల♦ నిర్వాపణనిదాను
నమరజీవనముల♦కాటపట్టు । సారంగిసంశ్రితో♦జ్జ్వలుని తారాపర
సారసచంద్రాబ్జ♦సత్సమాఖ్యు॥ గీ. సోము నిను మనఃపుష్కర ♦ సీ
మఁజూడ । నధికసంతోషవార్ధి మి♦న్నందు టరుదె?॥ గిరి॥ 15

సీ. "రాజశేఖరుమైత్రి♦రాణించిననుగాని ధనపతిమై సిరు♦
ల్బడనరరాదు । సర్వజ్ఞుమన్నన♦ల్సరవి నందినఁగాని యఖిలకళాస్ఫూ
ర్తు♦లందరాదు । భోగిభూషణుపదాం ♦ భోజపూజలఁగాని ఘనవా
హయోగ్యత♦నొనరరాదు । ఐశ్వర్యశోభితు ♦ నాశ్రయించినఁగాని
మహితలక్ష్మీప్రయుక్తి♦మనఁగరా"ద॥ గీ. టంచుఁ బల్కెడుభక్తోక్తి♦
కలధనేంద్ర, । చంద్ర, దేవేంద్ర, మాధవు ♦ లాప్తులుగద॥
గిరి॥ 16

సీ. ఇమ్ములై ఘననివా♦సమ్ములై రత్నసా ధమ్ములై రజ
తాద్రి♦కొమ్ములుండ। డంబులై మదికిసం♦దంబులై కనకమ
యంబులై కటకజా♦లంబు లుండ। విలువలై కలువరా♦చలువలై
మేటిదు వ్వలువలై సరిగంచు♦వలువ లుండ।పాత్రమై నయనసీ♦
చిత్రమై మిగులఁ బవిత్రమై మగరాల ♦ పాత్రయుండ॥ గీ. భూ
తరతి శేషఫణి వెలి♦పుచ్చుటలును। మృగము, నజు తలఁగొట్టు
ట♦ల్దగునె? నీకు. గిరి॥ 17

సీ. మణికూటముల నొప్పి ♦ ఘృణికూటములఁ గప్పు హే
మాద్రి కరమున♦నింపుగులుక। నమృతసంపద నింపి♦యమృతసంత
తిఁ బెంచు వనజారి శిరమున♦వన్నెఁ జిలుకఁ। దగుఫలంబులఁ బూన్చి♦
ఖగకులంబుల మన్చుకల్పరత్నము లింటఁ ♦ గళలు మీఱ। వరప
ద్మకుందముల్ ♦చరణసన్నిధిఁ జేర్చి ధనదుండు మిత్రుఁడై♦దరి మె
లంగ॥ గీ. నీకభీష్టంబు లే మిచ్చి♦నెటి భజింతు? । భక్తి నీకమనస్త్ర♦
నోంబుజా♦ర్పణ మొనరు. గిరి॥ 18

సీ. భీమారణోద్దామ!♦భీమాసురవిరామ! ధామావినుతభూ
మ!♦వామవామ! । సోమాపరంధామ♦ ధామాసురగ్రామ! సామా
లపనకామ♦సోమధామ। ఫాలాహితవిలోల♦ కీలాసుగుణశీల హే
లాభువనజాల♦కాలవాల। ధీగాసమిద్ధీర♦ శూరాకలితహీర హారా!
కలుషహార♦శౌరవీర!॥ గీ. కాలకాల! కకుప్పాల♦ జాలపాల! । మార
మార!కుమారకు♦మార! రార. గిరి॥ 19

సీ. దామోదరవిహంగ! ♦ ధరసుతాబ్జపతంగ! కరుణాంతరం
గ!పుం♦గవతురంగ!। కరసారసకురంగ!♦హరిసారసరథాంగ!।మునిమ
నోంబుజభృంగ! ♦ ఘనశుభాంగ! । రతిరాజపరిభంగ ♦ నుతదివ్య

వామాంగ!ధరణీశతాంగ! సా♦గరనిషంగ!।కలుషాబ్జ సారంగ!♦గం
గా పరిష్వంగ!పురదానవవిభంగ!♦భూతిలింగ॥ గీ॥ అర్కజోద్దండదో
శ్చండి ♦ మాభిషంగ!। దారుకావన మౌనిరా♦ట్తరుణీసంగ! గిరి॥20

సీ. మల్లికా కరవీర♦మందార నీరజ రాజిచే నలవిర♦జాజిచే
త। నగరుసామ్రాణికా♦ద్యగణితధూపధూ మములచే నీరాజ♦న
ములచేత। నారికేళ రసాల♦నవకదళీఫలా ఘములచే మాత్స్యం
ది♦కములచేత। ఘనసార మృగమద♦కలితతాంబూలదా నము
లచే నభివంద♦నములచేత॥ గీ. నిను మనఃపీఠి నిల్పి నే♦ననుదినంబుఁ।
బూజ గావింతు కరుణాప్ర♦పూర్ణహృదయ!. గిరి॥ 21

సీ. వేదపయోధి స ♦ మాదరంబున సుమనఃపాళిహృదయ
మం♦థానమునకు। గురుభక్తిరజ్జువుఁ♦గూర్చి ససంభ్రమం బున
మథింపఁగ నందుఁ♦బొడముసోముఁ। గల్పకంబును గామ♦గవిని జిం
తారత్న మును సదానందసు♦ధను నిరంత। రరమావిభూతిని♦సర
భసంబునఁ బొంది నిజమనోభీష్టము ♦ లెన్నిమ్మఁ గాంచి॥ గీ. తౌర!
దివిజేంద్రముకుటర♦త్నాంచితాంశు। రాజినీరాజితాంఘ్రిసీ♦రేజయు
గళ!॥ గిరి॥ 22

సీ. అనుదినంబున మదీ ♦ యాంగసౌధము శుద్ధి నందించి
యిష్ట♦కళ్యాణవిధికి। ముదమృతకాండసం♦పూర్ణమై నిర్మలం బై
భక్తితంతుస♦మావృతంబు। నైన చేతఃకుంభ♦మందు భవత్పాద
కిసలయద్వయమును ♦ నసమమైన। జ్ఞానఫలంబును♦సమధికంబుగ
నిడి తారకమంత్రము♦చ్చారణంబుఁ॥ గీ. జేయుచు నలపుణ్యా
హంబు♦జెలఁగి తెలుపు। వాఁడ నోవేల్పు!పోడ! నీ ♦ వాఁడ నేర॥
గిరి॥ 23.

సీ. అఖిలదిగ్రాజోత్త ♦ మాంగకిరీట రత్నచ్ఛన్నపదనలి♦
నద్వయుండు। సర్వసమ్మతుఁడు రా♦జవతంసుఁడు మదీయ హృద

యాజ్ఞపట్టణం♦బేలు చూడ । నడవదే? ధర్మంబు ♦ నాల్గుపాదంబులఁ
బారదే? తాపంబు♦దూరగతుల । నడఁగదే? కామమ♦దాదిశత్రువి
తాన మదందే? కాల ము♦ముంద సౌఖ్య॥ గీ. మొలమి ఫలియింపదే?
సదా♦లలితదీప్రసాధ సౌషధిజాలము♦లన్నరభసముగ॥ గిరి. 24

సీ. విమలసంధ్యారంభ♦సమయసంరంభంబు ఘనఘనాఘ
నకాల♦గరిమ గాఁగ । మురజిత్కరాహతో♦ద్భూతానకధ్వని ఘన
ఘ నానూననిస్వనము గాఁగ । విబుధలోకానేక♦వీక్షాపరంపర లౌ
దామినీదామ♦సరణి గాఁగ । భక్తజనామోద♦బాష్పాంబుపూరముల్ వి
తతధారావృష్టి♦విధము గాఁగ॥ గీ. గౌరియు మయూరిగా నాట్య♦
గతుల నెఱప । నీలకంఠ! మామును గృపా♦లోలుఁ గనుము. గిరి॥ 25

సీ. స్థాయమారంభజృం♦భాయతస్థితిమించి శ్రుతిశిరస్థాన
సం♦గతి వహించి । భ్రమరాభిరామవి♦భ్రమముచే నొప్పారి స
ద్భావనాయోగ్య♦సరణి మీఱి । భోగిరాడ్భూషణ♦స్ఫురణ నెన్నిక
కెక్కి సుమనఃప్రపూజ్యభా♦వమునఁ జెలఁగి । సుగుణగణాధార♦
శోభలఁ జెలరేఁగి సుకుమారమహిమల♦సొంపు దాల్చి॥ గీ. తనరు
శ్రీగిరిమల్లికా♦ర్జునసుధాంశు । మూర్తివగు నిన్ను సేవింతు♦మోద
మలర. గిరి॥ 26

సీ. కరుణామృతము లెల్ల ♦ కడల వెల్లిగఁ జల్లి బహుళవిప
ద్గ్రీష్మ♦బాధ మాన్పి । సుమనోభిగణ్యవి♦స్ఫురణల వహియించి స
ద్విద్యాసస్య♦సమితి నించి । లలితభక్తక♦లాపిజాలముఁ బ్రోచి
గిరికూటములఁ జాలఁ♦గేళి సల్పి । విద్యుజ్జటామండ♦లోద్యత్ప్రభ
లఁ గప్పి కాలమై మవ్యము♦ల్గూలఁ దన్ని॥ గీ. వెలయు నో నీలకంధ
ర!♦సలలితముగ । మన్మనశ్చాతకము నిన్ను♦మఱిగినదిర! గిరి॥ 27

సీ. కమలషండము హంస♦గతి ఘనాఘనమును జాతకంబ
ట్టులఁ♦జంద్రకిరణ । ములఁ జకోరముమాడ్కి♦లలితరవిప్రభా స్ఫు

రణలఁ గోకంబు ♦ కరఁశి బింబ । ఘనాఘన గీతంబు ♦ భృంగ మాకంద
పరిణాళంబులను బిక ♦ పరితతివోలెఁ । గ్రనల్ప సౌఖ్యని ♦ కాయప్రదం
బులు నుపనిషన్మార్గ ♦ గోచరంబు॥ గీ॥ లగుభవత్పాదపద్మద్వ ♦
యము మదీయహృదయ మాసించి యది తేర! ♦ మదనదూర!॥ గిరి॥ 28

సీ. శతధృతిముఖదివి ♦ జ స్తవంబులు సరయు మోదిత జయ
జయ ♦ సూక్తులెల్లఁ । బ్రిమఘలన్నిగ్గి ♦ తమాల మదకిలంగి వకకు
దగ్రిభా ♦ గమున నిల్చి । యాదరించు మహాత్మ ♦ వలు నమాల్లి
ష్ఠ దేహు నీలగిరి వ్రజఁ ♦ దిగిణయనునిపుఁ । గరధృతిసారంగ ♦ ఖండపరశు
చంద్రి శేఖరు భక్తవాం ♦ ఛితఫలదుని॥ గీ॥ ననగ వామోద బాష్పక ♦
ణంబు లొల్క । నిన్ను నేనెప్డు గాంతునో ♦ నెయ్య మొదవ॥
గిరి॥ 29

సీ. కమనీయవిస్ఫుర ♦ త్కైలాసశైలాగ్రి కాంచనరత్నని ♦ కా
యకాంతి । సంఛన్నసకలది ♦ క్చక్రిసౌధాగార మందు నానాప్రమ ♦
థాళితోడ । భవదీయదివ్యపా ♦ ర్శ్వమున విస్ఫుటశిరో ఘటితాంజలీపు
ట ♦ క్రిమమువఱల । "పాహి, మాం, పాహి, మాం ♦ పార్వతీశ!" యటంచుఁ
బల్కుచుఁ దత్సౌఖ్య ♦ వైభవమున॥ గీ॥ బ్రిహ్మకల్పంబులు నిమేష ♦
భంగిఁ గడప నెప్పుడు నాకు లభించు నో ♦ యిందుమౌళి!॥ గిరి॥ 30

సీ. సలలితదివ్యమం ♦ గళభవదీయగృహం బామోద మూరఁ
గ ♦ న్నారఁ గాంచి । చరణాంబుజములు హ ♦ స్తములఁ జేకొనికన్నుఁ
గవ నద్దికొని శిరో ♦ గ్రిమునఁ బూని । కౌఁగిటఁ జేర్చి త ♦ త్కమల
బంధురగంధ వితతి నాఘ్రాణించి ♦ వివిధగతుల । సలశతానంద
ము ♦ ఖామ రుల్పొందని యనుపమానందసాం ♦ ద్రామృతంబు॥ గీ॥ హృ
దయసంతృప్తి గాఁగ నే ♦ నెప్డనుభవింపఁ బోవుదునో శశ ♦ భృద్వ
తంస!॥ గిరి॥ 31

సీ. గంభీరభంగసం♦రంభదుగ్ధాంబోధి కంపింప మిగుల మ♦నింపనేర । దశ్వకరాత్రిరా♦డ్డోర్వీగర్వరక్షితం బతలంబు భేదించు♦గతులునేర । ఘోరశార్దూలదు♦ర్వారవారణయుక్త గహనస్థలుల వేటఁ♦గలపనేర । ప్రేతభూతపిశాచ♦జాతుల నేకమూలల గొదిగించునై పుణ్య♦మూనేర॥ గీ॥ నశన భూషణ వసనాల♦యముల నిఁక నునీకు సమకూర్చి పూజల♦నెఱపు టెట్లు?॥ గిరి॥ 32

సీ. అనుపమధీయంత్రి♦మున వచఃకుంభౌఘ ములఁ గవితాపార♦ములను దెచ్చి । నట్టిభవచ్చరి♦తాఖ్యనదివ్యామృ తంబులవలను♦దారహృదయ । కేదారగతసమా♦కీర్ణలసద్భక్తి కలమకలాపము♦ప్రేమముతోడఁ । గొనసాగి రుచిచూపి ♦ తనియఁగ సఫలాభివృద్ధిచే నేకాల♦మింపుమీఱ॥ గీ॥ నీకుఁబద సేవకుఁడ నగు♦నాకునింకఁ గరువుభయ మెందుఁ గలుగునే?♦కలుషహంత!॥ గిరి॥ 33

సీ. జలవేగమునఁబడ్డ♦జనుఁడు తీరంబును వృష్టిపీడితుఁడున♦రిష్టభవన । మతిదీనుఁడగువాఁడు♦వితతధరాత్మజుని నభ్యాగతుఁడు గృహా♦స్థాశ్రమస్థు । శ్రమఁజెందు పాంథుండు♦శాఖి శాఖాచ్ఛాయఁ జలిఁజలించినవాఁడు♦జాతవేదు। సంతమసాకులుం♦డొంతయు దీపంబు నతిబుభుక్షాతురుం♦డన్న మెలమిఁ॥ గీ॥ బొందుచాడ్పున నామనం♦బిందుమౌళి! । నీపదాంబుజధ్యానంబు♦నెమ్మిఁగాంచె॥ గిరి॥ 24

సీ. సకలసురేంద్రౌఘ♦సార్వభౌమ! భవత్ప దాంబురుహంబు శి♦రంబు దర్శ । నం బాచరింప మ♦నంబునఁ గోరి శ్రీ బింబాధరీ వరుఁ♦డంబుజాత । భవుఁడుఁ దిర్యక్స్వరూ♦పంబులు దాల్చి క్రిమంబున భూమియు♦నంబరంబు । డం బారఁ దిరిగి శ్ర♦మంబుఁ గాంచిరి గాని నిజమనోభీష్టంబు♦నెఱయరైరి॥ గీ॥ యిట్టి నిన్నెట్టు లింక నే♦నెఱుఁగ వచ్చు । నో వచియింపుము కరుణాప ♦ యోధి! 35

మిగుల॥ గిరి॥.

సీ. రవి యొకఁడయ్యు దీ•ప్తిప్రభాస్ఫురణచే భూ నభోవ్యా
ప్తమై•పొల్చుతమము| నడఁగించి గోచరుం•డగు మఱి జెల్వొందుచోఁ
గోటిసూర్యప్రభా • పాటవమున | వెలయు నీ వేల? యం•వేద్యుండ
వగు దహో! మామకాజ్ఞానత•మం బడంప|నెంతమాత్రము గాన•
నెలమితో సాక్షాత్కరించి ప్రసన్నదృ•గంచలములు|| గీ|| మను
పవే? సాంద్రసంతోష•వనధిలోనఁ జొనుపవే? వేగ రావే? వి • శుద్ధచ
రిత!|| గిరి||. 36

సీ. వేదశాస్త్రంబుల•విధ మొకించుక గాన గాన విద్యాలీల•
కలన మెఱుఁగ | మెఱుగారు బహుతర•స్తుతులయర్థముగనఁ గనఁ
దగునాట్యాది•కములు గఱవఁ | గఱవంగఁ బూర్వికై•తలు కేవల
పశు ప్రాయుండ నైన నే•బహువిధగతుల | దమిఁ దీర్పఁడనుచు దై•
న్యమున రాజులఁ జేరు టెట్టి? వారు మ•న్నింతు రెట్లు?|| గీ|| పొసఁగుఁ
గాన నజ్ఞానత•మోదినేంద్ర! | పశుపతీ! కృప నేలు నీ•పాలఁబడితి||
గిరి||. 37

సీ. తెలుపఁ గూడని దురా•శలఁ జెంది నీపద పంకజస్మరణం
బుఁ•బాయుమనుచు | నలువ నాసాసలిపై•వెలయ లిఖించిన లిపి
గృప నన్నుఁ బా•లింపుదేని | కేల నేలకొ దొలఁ•గింప వింతటి
టివాఁడ వతిదృఢంబైన యం•య్యబ్జభవుని | మైదవశిరము నీ•ర్య
త్నంబుచే నెట్లు తుంచి తంతటికంటె • దుర్లభంబె?|| గీ|| యతని
దుర్వాత చేతోభ•వాభియాతి! | వృజినసంఘాతి! యసురగి•రింద్ర
హేతి!|| గిరి|| 38

నిరోష్ట్యము.

సీ. నీదు కెంగేలిచే•నెఱయఁ ద్రుంగినతల దక్కఁ దక్కిన
నాల్గు•తలలతోడ | ధాత దా నుసురులు•దాల్చి నిల్చుత ధరా స్థలి
జనాళిక నతి•దైన్యగతుల | నతఁడు లిఖించు నీ • దగుదీనసంరక్ష

కాన క్తసత్కూటా•త్పాగలీల । దా ననుఁ రక్షించు•గాన నాకిఁకఁ జింత
లేటికి? నీద యా•దృక్షతులిఁక॥ గీ॥ సతఁడు లేకున్న నెకార్య•
తతులునీచ్చు । నీకు సత్కీర్తి యొకేతి•నెగడుచుండు॥ గిరి॥ 39

నిరోష్ఠ్యము.

సీ. సురరాజసన్నుత•చరణకు శేశయ! శయసంగతకురంగ!•
శరణు!శరణు!!।ఋషిలోకహృదయనీ!•రేజె కసంచార!చారణసంస్తు
త!•శరణు! శరణు!!। నిజతనుద్యుతికేత•నీహారశరచంద్ర!చంద్రచూ
డారత్న!• శరణు! శరణు!!।నటనలీలాకళా•నందగతాశాంత!। శాంత
గుణాధార!•శరణు!శరణు!!॥ గీ॥సాధుజనరక్షణోదార!•శరణు!శరణు!!
సకలదైత్యాంతకనిదాన!•శరణు!శరణు!! ॥గిరి॥ 40

నిరోష్ఠ్యము. పంచపాది.

సీ. కంతుజయించుచ•క్కనితనుచ్ఛాయయు సకలశాస్త్రజ్ఞా
న•సంగతియును । ధరణి నేలుటయు నౌ•దార్యలీలయు నాయురారో
గ్యకలనయు•నఖిలరత్న । కాంచనగజతుర•గాంచితశ్రీలెల్లఁగుడుచు
టయును గడుఁ•గూర్చునట్టి । యచ్చరలో యన•నలరుగాఁక ళాధు
రంధర ల్జాణలు•రతిరహస్య । సారజ్ఞలైనట్టి •దారలతోఁగూడి క్రీ
డించుటయు నీకుఁ•గృతులు సేసి॥గీ॥ తుదను నినుజేరుటయనాస్థ•తో
నెనిన్నో।కింతగొలిచిన నరునకు•నిచ్చుతండ్రి!॥గిరి॥ 41

నిరోష్ఠ్యము.

సీ. గురుదారనెనసిన•ఘోరదోషాకరుఁ దలఁదాల్చినట్టినీ • ద
యఁదలంచి । సౌరక్షిసుందరీ•జారుఁడైనహుతాశిఁ గనుదోగ నద్దు
నీ•కరుణనరసి । కుండలినీరతిఁ • గూడినయతనినహీను నక్కునఁగ
దియించు టరసి । జనకసోదరిరాధ•నెనసినగృష్ణుని హితునిగానేలి
న•దెల్ల నరసి॥ గీ॥ యాశ్రితజనౌఘదురితాళి•నడఁగఁజేయ । నీకెత
గునని యే నీకు•నెఱుగుచుంటి॥ గిరి॥. 42

సీ. ధరణీతలము గ్రక్కు♦దలఁ బెక్కుభంగుల ఫణిపతి ఫూ
త్కార♦భంగి మ్రోఁగియ । సాగరంబులు పూర్ణ♦సంభ్రమంబు వహిం
పఁ♦ జతురాననుం డొక్క♦ దిక్కునోసగఁ। దిమిరారిచంద్రులు♦దిరుగు
డువడు దుండ నిగమముల్ చదలంటి♦ తగనటింపఁ । గాంచనాహా
ర్యంబు♦గడగడ వడఁకంగ హరి యెందు నిల్వక♦నవలఁ బార॥ గీ॥ భ
యదగిరిఁ బేర్చి పురదైత్య♦ వరులఁ గూల్చి । యమరలోకముఁ బా
లించి♦తౌర! ధవళ!॥ గిరి॥ 43

సీ. సిగలసింగెడువాని♦ జగిలింపనునునుమించు నిరసించు జడల
సుం♦దరమువాని । కళల రాసులువాని♦ నెలరాల మగరాల తొగ
రా వెలుఁగుమేను♦ సొగసువానిఁ । జనువుఁ జిక్కుడువాని♦ నెన లేనిసిరులీ
నఁదగు లేనగవు గుల్కు♦ మొగమువాని । కరుణఁ జల్లెడువానిఁ♦ గల
య్యగ నలగంగ నిగంగ నిలిచిన♦శిరమువాని॥ గీ॥ నతజనుల
నేలువాని స♦నంతరత్న । మకుటభూషలవాని ని♦న్నెంచ మఱతునే॥
గిరి॥ 44

సీ. పసిఁడిపూవులడాలు♦ పసగుంచ గలదంచుఁ దమినెంచఁద
గుమేని♦ తళుకుదాని। నరుమచూపు సుఁగాఁగ్రిలు♦ నరచందురునియంద
మును జెందునెన్నొసఁ♦గ్గునరుదాని । ననక మెల్లెడఁ జల్లు♦ పవడంబు బ
లుడంబుఁ దెగడం బెనగుమోవి♦తొగరుదాని । కళుకు లీనుచుమిం
చి♦కడువింతగనుజెంత నెఱిహురంత కాఁరిఘ్రమై♦ మెఱయుదాని॥ గీ॥ వెన్నుని
మెఱుఁగువేసంపు♦ వెలఁది సరసి । బారి కౌగిలునీకేలుఁ♦బ్రణుతిసేతు
గిరి॥. 45

సీ. బిగువుబ్బుగుబ్బలు♦ నిగనిగ ల్గంచెల వెడలుచు నెడ నెడఁ♦
గడల నిగుడఁ । జిడిముడినడుగులు ♦ దడఁబడ బడుగునెన్నడుము
జవ్వాడఁగాఁ♦బడుత నెలకఁ । జెలిమికలిమిఁ దెల్పు♦ చిన్నారినుడటను
గొాదమ తుమ్మెదలఁసఁ ♦ బోదలి మెదలు । ముంగురుల్ రంగార♦ఁ

బూబంతిఁ గొనగోట మీటుచు మాటికి♦నీటుచూపు॥ గీ॥ ధరధరు
మగువ సిరిఁగని♦తాల్మిఁ దూలి। కదియఁబారిననీయంఘ్రి♦కములఁద
లఁతు॥ గిరి॥ 46

సీ. మున్నువెన్నునిముద్దు♦చెన్నగునైమల్లె కొమ్మనిమ్మగు
మోవి♦క్రొన్ననజిగిఁ। బలుసోఁగులమించు♦పలుమొగ్గలబెడంగుఁ
జిలునవ్వుపువ్వుల♦చెన్నుహొయలు। గులుకుపాలిండ్లపూ♦గుత్తులబిరు
నల దారిఁదారాడునూఁ♦గారుతేటి। గములు గాలికిఁ దూఁగి కలఁగు
నెన్నడుముతీ వియ దళుక్కనిపెక్కు♦చెయువు లెనయఁ॥ గీ॥ గాంచి
పులకించి తమిమించి♦కదియఁబారు। రహెంభవత్సంభ్రమరమాస్ఫు♦ర
ణఁదలంతు॥ గిరి॥ 47

సీ. శతజయంతమనోజ్ఞ♦నుతసుందరప్రభల్గలుగునీదేహ మ♦
లంకరింప। శతధృతిముఖసుర♦ప్రతతి గన్గొనరాక వరలునీశిరము
న♦వన్నె గూర్ప। శతకోటివిమలభా♦స్వరమహోన్నతులచే మెలఁగు
నీకిష్టముల్♦సలుపుచుండ। శతపత్రమంజులాం♦చితవైభవంబుచేఁ
దనరునీపదములు♦వినుతిసేయ॥ గీ॥ వరసహస్రశిరఃకర♦చరణ నయ
న। ములు గలుగకున్న నన్యుల♦కలవి యగునె? గిరి॥ 48

సీ. బాణునిపైఁ గూర్మి♦పార్థుపై నెనరు మార్కండేయుపై
దయా♦రసము నలకు। బేరుపై మైత్రి కు♦మారునిపైఁగరుణావిశే
షంబు సా♦నందుమీఁది। భక్తవత్సలత నా♦పైనించి తలఁచిన యం
తనీదివ్యదే♦హంబుఁజూపి। యరివిజయం బాయు♦రైశ్వర్యములుమ
హాప్రాభవంబు నొసంగి♦వర్ణనీయ॥ గీ॥ దివ్యసాయుజ్యలీలను♦స్థిరుని
గాఁగఁ। జేయు మోయభవా! నమ♦స్కృతు లొనర్తు॥ గిరి॥ 49

సీ. గంగాసతీకాంత!♦కలితదయాస్వాంత!। కమలసంక్రాంత
యం♦గజకృతాంత!। భుజగభూషాక్రాంత!♦భూతావళీకాంత!నలిన
వైరిలతాంత♦నగనిశాంత!। భవ్యరూపజయంత! ♦పావనవృత్తాంత!

కమలజాసనయంత!•కాంతిమంత! । వినుతసన్నిగమాంత!•విశ్వలోక నియంత! దర్పితాహితహంత!• ధైర్యవంత!॥ గీ॥ నటనసంభ్రమవిద ళితో• త్కటదిగంత । సకలమానీంద్రహృదయపం • జరశకుంత!॥ గిరి॥ 50

సీ. హార,సారస,తార•కాంభోజ,కాంభోజ కాంభోజ రదనిభ• కామనీయు।గందర్పకచతుష్క•కాదంబకాదంబకాదంబవహసతీ•కాంతి హాసను।స్ఫుగరాట్పత్త గ్రీష్మ•ఖగరాజ ఖగరాజ ఖగరాజఖగ్గని•।క మవిహారు । వరమాధుకీఘుగ్య •సురసాలసురసాల సురసాలహితమ నో•హరచరిత్రు॥గీ॥ నల తమోంత తమోంత త•మోంతసేతు।ని న్నుగాని యూడఁజాలునే?• వెన్నుఁడైన॥ గిరి॥ 51

సీ. ఒకసీమ మునిసోమ • నికరామలసుసామ మొకచారు సురసారు• లకలగాన । మొకమోల సురపాల • వికచాలపనజాల మొకదండ నలతండు•సూక్తివితతు । లొకచెంత మనుజాంత • కకు లాంతకునిగోష్టు లొకదారి నలవారి•జోదరోక్తు । లొకచాయ ధన దాయ•తకథాయ గతిలీల లొకయోర సుకుమార • కోదితంబు॥ గీ॥ లొక్కమొగి వించు రజతాద్రి • నుమనుగూడి । నిండుకొలు వుండు నిన్ను వ•ర్ణింపఁదరమె?॥ గిరి॥ 52

సీ. నాళీకవదన సౌం•దర్యంబు వెలుఁగొందఁ గువలయనేత్ర నై•భవముఁజింద । దరకంధరప్రభా•గరిమంబు దనరార నళిమాలి కాకుంత•లాళి మీఱఁ । జక్రపయోధరా•వక్రత జెలువొంద నా వర్తనాభిప్ర•భావ మొందఁ ।గలహంసగమనసం•గతులు దీపింపఁగఁ గచ్ఛపోచ్చరణనై•ఖరిపొసంగ॥ గీ॥ వెలయునమరాపగాపార్శ్వ • తులా విలాస । మింపుమీఱఁగ మమ్ముర•క్షించుగాత॥ గిరి॥ 53

సర్వాంఘ్రి

సీ. సతజనులకు విభ ♦ వతతుల నొసగుచు నగవరునకు "సుత"♦యన నలరుచు । సురవరులకుఁ దిగ ♦ వరముల నొసఁగుచు సకలజగములకు♦జనని యగుచు । శచి మొదలుగ సుర ♦ సతిచయ ములఁబరి జనముగఁ గొనిముద ♦ ముస మెఱయుచు । మృగముల దొర సరు♦సు గదర జవసహ రిగఁగొనితిరిగెడు♦మగువ యగుచు॥ గీ॥ వెలయు భవదళికచ సతి♦లలితఘనతి నతులితముగ మహాలఘు♦గతి నుతింతు॥ గిరి॥ 54

సీ. వదనవైఖరి ముందు♦వరలునమృతాంశుఁ గుంచి మేన బిమ్మ టియుంప ♦ వాన గెలిచి । కుంతలంబుల నారి ♦ చింతింతలుగఁ జేసి మోవిచేఁ జాపంబు♦చేవఁదరిగి । వచనంబుల శతాంగి ♦ పటిమంబెగ రఁగొట్టి నయనంబులనె కేత♦నంబు దింపి । నగవుచే మితృవం♦ డలముఖండనజేసి కలరవంబున భటా♦వలులఁదోలి॥ గీ॥ మరుని దుద ముబగెలిచి నీ♦మగువ యుండ । "మదనరిపుఁ" డనుమాట నీ♦కొద వె నౌర!॥ గిరి॥ 55

సీ. అవతంసగరిమంబు ♦ నదలించునళికంబు భూషణంబుల తోడఁ♦బోరునారు ।కరగితలాంఛన♦కృమమొన్నుకనునన గుణవైభ వముఁ గేరు♦గొనబువేణి । సహజధర్మము గేరు ♦ జక్కనికుచములు నవతనుద్యుతులను ♦ నవ్వునవ్వు । అరదవిభ్రమముగు ♦ ట్టగలించు జఘనంబు మితాంశుగతిదూరు♦మేనిచాయ॥ గీ॥ లనుచుఁగాబోలు సతికర్థ♦తను వొసఁగితి । వైనఁ దప్పునె? సాంబ! నీ ♦ యనువె గాక॥ గిరి॥ 56

సీ. అబ్జాభులనుగుంచు♦నానన ధమ్మిల్ల నయనయుగ్మద్యు తి♦చయముచేత । నాగారులను మీరు♦నూఁగారుకటియుగ్మ మున మధ్యవిభ్రమ♦స్ఫూర్తిచేతఁ । దారకంబుల దూరు ♦ దంతావళీగళ

నఖసంతతులమోహ•నంబుచేత । సుహ కరులను గేరు•సుకుమార
తను యాన జంఘులనుమి•సరణిచేత॥ గీ॥ నగశరాసన! నిన్ను నీ•
నగజ కుచయు । గముగ బోమలను నగవుల•గలపు నౌర!॥ గిరి॥ 57

సీ. సతిమోముసకుఁగు•చోన్నతవిలాసమునకీచంద్రిధరాకృ
తి•సమ మటంచు । సొలపుచూపులకు నిం•పులుగుల్కుతొడలకీహ
రిణకరాకృతి•యను వటంచు। నడలచెన్నులకు సుం•దరగజప్రతిభకీ
కరిదరవిస్ఫూర్తి•సరి యటంచు । నాసుకాంతికి దర•హాసనై ఖురులకీ
భుజగహారద్యుతి•పోలు ననుచుఁ॥ గీ॥ దగ వెతిఁగి భూమిభృన్మౌళి•
తనదుముద్దు । సుతను నీ కిచ్చి కులమున•సొంపు వడసె॥ గిరి॥ 58

సీ. నడుమునఁ జూపుసుం•దరమున మును సతి హరిశరాకా
రంబు•నందుటయును । నగుమోమునను నూరు•లగుణంబునను గల్కి
కమలకరాకృతు•ల్గాంచుటయును । యానంబునను దర•హాసంబునను
గాంత నాగహారస్ఫుర•ణ గనుటయును । వేణియందమున భ్రూ•వి
భ్రమంబున నింతి నగచాపరూప మిం•పుగ గొనుటయు॥గీ॥ దలఁప
నీమనోహర•లలితరూప! మందుఁ దగఁజెందగాఁ గావె? •యిందు
మౌళి!॥ గిరి॥ 59

సీ. జీవనదాళితోఁ • జెలఁగునాకస మెట్లు తనమధ్యమమున
కుఁ•దగు నటంచు । సుమనోవళుల దూసు•భ్రమరజాలం బెట్లు తన
వేనలికి నీడు•దగునటంచు । సరసులగేరు నం•చలగతు లవి యెట్లు
తనయానమునకును•దగు నటంచు । మధుపాళిఁ గూడుప•ద్మమనో
హరం బెట్లు తనమోముచాయకుఁ • దగు నటంచు॥ గీ॥ నరయుచు
ననంగఘననాగ•హారివిలాస । దగు ననుచుఁ గాదె? నీమేన•నగజ
వసరు॥ గిరి॥ 60

సీ. అఱఁగాంచి పరువెత్తు శరసూలవాఁడిమి తనచూపులకు నెట్లుఁదగు నటంచు । ముట్టినంతనె కందుపుష్పగుచ్ఛంబులు దనకు చోన్నతి కెట్లుఁదగు నటంచు । గురుతల్పగఖ్యాతిఁగాని యొప్పుచందమ్రుఁడు దనమోమునకు నెట్లుఁదగు నటంచు । ఘనులఁగన్గొనిసహింపనిహంసకుల మెట్లు దనయానగరిమకుఁదగు నటంచు ॥ గీ॥ వడిఁగినక శంబరారి పద్మాకరిశోభ । దగునను మంగాదె? నీమేననగజ నిలిచె ॥ గిరి॥ 61

సీ. అళిచూపులను నలినాళిపాదముల నయ్యాళినళినద్యుతి నరుచు మోవి । నహివేశి హిమకర మహిమ మోమునను నయ్యహిహిమకరలీల నరుచు జంఘ । నరి కటిద్వయమున కరిరిపుఁగాను నయ్యారికరిరిపుఘన యానగరిమ । విరి మృదుత్వమున శార్వరినిగుంతలముల గురుగతి గెల్చి నై కొనినయట్టి॥ గీ॥ యట్లువిరి శాశ్వరి విలాస నధికమహిమ । సార్థకస్థితిగనఁజేయు సతి నుతింతు॥ గిరి॥ 62

సీ. అసమానతనువర్ణ విసరం బెఱిఁగించి మాధురవచోమృత విధులు దెలిపి । సలలితభావాది విలసనం బెఱిఁగించి శయ్యాదికంబులఁ జక్కఁజేసి। వికసితాలంకార నికరరంబు లెఱిఁగించి నాగాదిబంధబృంద ములఁ జూపి । సకలకళావిశేషములగుట్టెఱిఁగించి లలితసాహిత్యసం కలితుఁజేసి॥ గీ॥ సరసగతి నీకుసర్వజ్ఞ సంజ్ఞఁదెచ్చు।గౌరి నిరతంబు మముఁగృపఁ గాంచుగాత॥ గిరి॥ 63

సీ. సుమనోనికరముల కమృతసంపద నింపి ఘనులకుజీవనోత్కరము లొసఁగి । రహి నదాళులకు నాశ్రమములు సమకూర్చి కవుల కాధారముల్ ఘనత నొసఁగి । పరమహంసలకు భాసురతీర్థముల నిచ్చి పంకాళినడుగంటఁ బారఁ దోసి । సుకుమారులనదురు స్ఫురణలఁ బోషించిగురుతరు ల్దరిజేరఁ గూర్మిఁబ్రోచి॥ గీ॥ భువనపా

వస్తులను బికు • దవనిఁదాల్చు ఖగ నదీసతులు గృపను • గాంతుగాత॥
గిరి॥ 64

సీ. ముఖపద్మమందు నిం • పులుగుల్కు సామోటరసలీలఁ గని
చొక్కి • రహిఁ జెలంగి । భుజమృణాళంబుల • మూలంబులం బొల్చుగుచ
కుంభ్రంబుల • కొసల నంటి । వళితరంగములు పైఁ • బైగాత్రల నలరు
పొక్కిలితమ్మితావుల • పొలుపుఁగాంచి । ప్రణయభావమున ని • ర్మల
వచోరుతులొప్ప • సరసలీలలఁ జూపి • వెరవు మెఱసి॥ గీ॥ మోదముతో
నలపతిఖగ • నదిపరసుల । నధిరతులఁ జేలు మధుకరు • నాశ్రయింతు॥
గిరి॥ 65

దండకగర్భిత చిత్రసీసము.

• సీ. శ్రీమత్సురేంద్రాఘ • చేతోవిహారా! ష • రాకేలరా! బ్రో
వ • రా!; యటంచుఁ । దారతారావరా • కార! మారాపహా • రా! భుజం
గాళిహా • రా!; యటంచు । వరశ్రీవరస్తోత్ర • పాత్రాంఘ్రివారా!
దయాసాగరా! గావ • రా!; యటంచు। సారసారాతికో • టీరవిస్తారధీరా!
నమస్తేనమః; • యనుచు నిన్నుఁ॥ గీ॥ దలఁతు నామనోవచః • కలితదోష
వితతు లెసఁబాప మనుపవే? • వేగ రావె?॥ గిరి॥ 66

దండకగర్భిత చిత్రసీసము.

సీ. శ్రీమన్మునీంద్రాత్మ • సీమావిహారా! కృపాంభోకరా! బ్రో
వ • రా!; మహాత్మ! । హీరహారామహో • దార! గంగాధరా! రాజసూ
ర్యాబ్జనే • త్రా!; మహాత్మ! । ఘన! ప్రిస్ఫురచ్చంద్రి • కామందహాసా!
సదాధారశోభాక • రా!; మహాత్మ! । హారసీహారతా • రాధిపాకార!
ధీరా! నమస్తేనమః; • యనుచు నిన్ను॥ గీ॥ దలఁతు ననుదినము మదిఁ •
దనివిసనక । శరణు శరణాగతార్తర • క్షణ! మహాత్మ!॥ గిరి॥ 67

సీ. గళసీమ సంగళ • త్కళకళధ్వనులచే గఫము జృంభించె
దు • కాలమందు । హృదయంబు చెదరి దు • ర్మదమోహమాత్సర్య

కలనలఁ జిక్కి నీ ♦ దలఁప దేమొ। జడుఁడఁ బామరుఁడఁ జం♦చ
లుఁడ నశక్తుఁడఁ గావున నిన్నిష్టఁ♦గడకఁ తోడ। మనమున నే "నోన్న♦
మశ్శివాయ" యటంచుఁ బరిపరిలఁ♦బలుకుచుంటి॥ గీ॥ నామొ
రాలించి నను భవ♦త్కోమలాంఘ్రి। కముల నొత్తఁగ నియమిం
పు♦మమలచరిత!॥ గిరి॥ 68

సీ. పంచమహాఘపరి♦పంచంబు లెవ్వాని నామస్మరణమా
త్ర♦నాశ మగును। కరితురంగాదిభో♦గస్ఫూర్తు లెవ్వానిపాదపద్మ
ధ్యాన♦పటిమఁ గలుగు। హరివిధాత్రులకైన ♦ నందరానిపదంబు లె
వ్వానిభక్తుల♦కేలిక యగును। భవ్యసాయుజ్యంబు ♦ భస్ఫూర్తి యె
వ్వానిదివ్యదేహధ్యాన ♦ దీక్షఁ గలుగు॥ గీ॥ నట్టి మహిమానుభావు
ని♦నాశ్రయించి। గురుపదవిఁ బొందుచు నటంచుఁ♦గులుకుచుంటి॥
గిరి॥ 69

పంచాక్షరీ సీసము.

సీ. దినదిన మామోద ♦ మున నీమమున నిన్ను మనమున
నూని నే♦నెనెరు దనర। మదనమానదమన! ♦మదదాని దానవదా
వనిదాన! ము♦నీనమునన! । దామవనీముని ♦ దారామపోరమ! వామ
ననందన!♦వామవామ! । దేవదీవర! ♦దీనావనా! దేవ దేవ! నానా
మర♦దేవ! వరద!॥ గీ॥ యనుచు నింపుగఁబంచాక్ష ♦ రినినుతింతుఁ
గాంతు నీపాదముల నను♦గాతుకమున॥ గిరి॥ 70

దశావతారపద్యములు

సీ. అతివినిదిత్రతచతు♦రాస్యాగమంబుల ఘనమహాహావకృ।
తి♦కర్మరుండు। దక్షుఁడున్నతయశో ♦ ధనజితాబ్జాళిసోమకుఁడు మ
త్తతఁబట్టి♦మహితరసని। థిని దూర నీ వంత♦దెలిసి యుద్యద్రౌద్రి
మీన వీరఖ్యాతి♦మెఱయునట్టి। యంగజాత్యుచితమ ♦ హాచ్ఛక్తి చే
వాని నాహవభూమిను ♦దాత్తమహిమ॥ గీ॥ మమర బలిజేసి సుప్రసి♦
ద్ధాగమములఁ। బొందితివి గద రాజీవ ♦ మూర్తివిభవ!॥ గిరి॥ 71

సీ. అమృతంబు కొఱకు సు♦రాసురోగ్రులఘాంబుధిని మంథర
మున మ♦థింప నందుఁ । జెలఁగు సర్వపలాశ♦సింహవిహంగేంద్ర
శార్దూలపున్నాగ♦సంచయంబు । శాఖావిస్ఫురణంబు♦దూలఁగి సుస్థిర
మహాకంపమునుంగఁగఁ♦గడకతోడఁ। విషమ మౌత్కటమయి♦వెలయఁ
గూర్మమన రాకృతిన నీవ విస్ఫురి♦ద్ధృతనైతి। గీ॥ కంఠభూషణముగ
బుధు ♦ ల్గడు నుతింపఁ। గుమురుపన్నగ? తొల్లి శ్రీ ♦ కూర్మదార్ఢ్య!॥
గిరి॥ 72

సీ. మున్నదిత్స్మృతి నల♦భూర్యక్షుఁ డురురుచి శుచిధనంజయుఁ
డు ప్ర♦స్ఫురితమహిమ । సుస్థిరమతి వాంఛ♦జుట్టఁగఁ జుట్టఁగ నో
శ్రీభుజంగదా♦మోదరగుణ । సంగ వరాంగోగతు♦ల్యమకూర్మమా
సతీ.వర! యని సురలు సం♦భ్రమంతఁ దనరఁ। బరఁగ నీ వాకోల♦వర
లీలఁ గైకొని ఘాతుకస్థితికొంత♦కలవ నెఱపె ॥ గీ॥. యబలుఁడనక
యా శరదాన♦మాచరింప । వా? పరాత్పర! భూదార♦రూప! సుగు
ణ!॥గిరి॥ 73.

సీ. శుంభద్ఘుమఘుమ♦గ్గంభీరమేఘని ర్ఘోషచ్ఛటాస్ఫుట♦ఘోరగ
ర్జనముల భగ్నభగ్న♦నఁ బ్రళయజ్వాల ద్వహ్నికీలలునభోంతరము
నిండఁ । బుట్టి రక్షోభర్త♦బొట్ట నఖంబులఁ జించినశ్రీనర♦సింహ
మూర్తి । నాశరభాకార♦కేసరినైరినై కృతవిక్రమక్రియో♦న్నతి
హరించి ॥ గీ. నట్టి గురుశౌర్యధుర్య మ♦హానుభావు। నిన్ను దలఁ
చెద నాత్మను♦నింద్యచరిత!॥గిరి॥ 74.

పంచపాది.

సీ. స్వకతేజమున సహ♦స్రకరుండు బలితప్రదవిణప్రథాన
వై♦భవతఁ దనర । నిష్టంబుఁ దీర్పఁగ♦నెలమిత్తోఁ బుండరీకమృగాజి
నాదివే♦షమును దాల్చి । వర్ణితవర్ణివై♦వానిఁగన్గొన నేగ విపులస

ద్భక్తినీ◆కపుడొసఁగిన । నుతమగునొకటి, రెం◆డు, పదంబులనె మె
చ్చికొని ఘనవిగ్రహా◆క్రూరకలనఁ । బాపహర! మనోజ్ఞ◆పదమున
నామహాతలమున నిలుమాప్ర◆ధానగరిమ॥ గీ॥ ననుచుఁ దగనొక్క
వేడిస◆యట్లవానిఁ । గాచి యుంటివిగద త్రివి◆క్రమపవిత్ర!॥గి॥75.

సీ. భృగురామమూర్తినీ◆కగణితముగ గురుద్రోహంబు సే
యఁగఁ◆గ్రూరమౌని। జఘనగోతతిరేఁచ జాలకట్టల్క రాఁగని యు
ద్ధమున వర్త్మ◆ఘటన మూన । నని కృతవీర్యసం◆జనిమహావారణ రాజ
శార్దూలర◆నోజగావె । సం బరశూరుల◆సత్ప్రథి చేపట్టిశిరములు
కరములుచించి తుంచి॥ గీ॥ వారియంగజముల గన్న◆వారిఋణము।
దీర్పవే? భృతిదాల్చి యు◆దీర్ణశౌర్య!॥గి॥ 76.

పంచపాది

సీ. అమరసానుజభూమి◆జమును నీఘనగ ధామక్రమంబు
ను◆దారలీలఁ । గని దశాననుఁడు వం◆చన నాసుదంతసంతతిని గ్ర
హించి తా◆దనదుపురముఁ । జేరనె త్రిసపూన్కి◆చే నాథరాథరచ
రవీరవరుఁ గని◆సత్పదమున । నిల్పి మహాకంఠి◆నెఱయఁగట్టడఁజేసి
శరణన్నయాలవిభీ◆షణుని బ్రోచి । రణకారణమున రా◆వణసంజ్ఞ
పెంపందఁ గావించి బంధువ◆ర్గంబుగూడ॥గీ॥ స్వస్థలికి నంపి భువిజన◆
వార్యకీర్తి । బొందవే? రామచంద్రసం◆పూజ్యవిభవ!॥గిరి॥ 77.

సీ. అతులితాస్వాదిత◆హాలాహల కరక మలబలభద్రని◆ర్మ
లశరీర । కనుము సలీల స◆త్కరుణాకటాక్షదృక్కలన నన్ను గు
మారుఁ◆గన్నయటుల। తొల్లియొకప్డుస◆త్పుణ్యవృద్ధలులఁ జూడ మిగుల
సరస్వతిఁ◆దగ భజింప । నందమందసురేంద్ర◆బృదంబు దర్శింపఁ
గాన నే నస్ఫుట◆క్రమత నలిపి॥గీ॥ నట్టిదే వరకృతిగాఁగ◆బుట్టువున
కు । ఫల మొనయఁజేయు మోవర◆లలితరూప!॥గిరి॥ 78.

సీ. ఘనదారుకావన◆ముని ముఖ్యకులకాంత లసమానమ
హిమల◆వెసఁగలంప । హితమతిశ్రీశుని◆నతివసద్వేణీభరాకృతి మా

ధుకంగాకృతిగను గావించి కాముని గరిమల భంగింప వానిగ్రస్థితి
వరలంబనిచి । యంతటనతని మంహా జగన్మోహనా కృతిగాసిరిపుర
మించి కనిన ॥ గీ॥ సాత్విక విలాస నొప్పలంసత్ప్రబుద్ధు । నిన్నుతిం
తు నుమాధీశ నిత్యవిభవ! ॥గిరి॥ 79

సీ. ఖరఖురాహతసముద్గతమహోద్యద్ధూళినాళికల్ మిన్నేటి
పాటింగలప । గళచలద్ఘంటికా ఘణఘణారావము దిక్కుంభిగర్భ
ములబ్రిక్కలింప । రంగద్విభంగతురంగశృంగసనటద్గతులు నభో
గతంగతులం దిప్పం । దతకరాసిజ్వాలంధారాత్ర్పటద్దుష్టపాళిందకంఠా
వళుల్గిరుల నవ్వ । దుష్టనిగ్రహము విశిష్టరక్షణము నుదారత చే
యంగ దాడివెడలు॥ గీ॥ నాయతిస్థిరగౌరవు నమలుకలికి । మూర్తి
నిన్ను దలంతు నామోదరూప! ॥గిరి॥ 80

సురటరాగమంగళహారతిరూపచిత్రసీసము.

సీ. కలకలనగవులు చిలుకుచు ముద్దులు గులుకుచు వలపు
లుం దెలుపుచున్న । కలికిశ్రీసతి శోడం గలసి మెలసి తగం జెలంగునీవె
మ్మెని చెలువునకును । ముదమునం జెలంగి నీహృదయము గఱగ
స మ్మదములు నిరతము గుదురుపర్చి । పొదలు నేర్పున నుమా
మాదవతి ముద్దాను సదమలమగునీను వదనమునకు । గీ॥ సామి!
మంగళము భవతు తే మహాత్మ! కా యటంచు నివాళిడు ద
వ్యయాత్మ! ॥గిరి॥ 81

దండక గర్భిత సీసము.

సంస్కృతము.

సీ॥ శ్రీకరం శంకరం సిద్ధవిద్యాధరైః సేవితం త్వామహం
భావగమ్య! । మనస్మనోజ్ఞేన మాం పాహి మే దేహి నం కల్పసిద్ధిం స
దా; కరుణయా చ । పార్థయా విరాతిభవ్యం తవాస్యం దయా
సుప్రసన్నం వరం సోమనామ! । దర్శయ త్వాం సుధా ధామ

రూపం భజేహం భజేహం భజే • హం; సురేంద్ర! ॥గీ॥ మ
కుటచక చకితస్ఫుర • న్మణిగణాంశు । విశద నీరాజితపదార • వింద
యుగళ!॥౯౨॥ 82

సంస్కృతము

సీ॥ అర్చయామి త్వత్ప • దాంబుజే కోమలే భక్తితో మే
కరా • భ్యా మ్మహేశ!॥ చింతయామి మదీయ • చిత్తే దినేదినే త్వా
మహం శ్రద్ధయా • పశుపతిం చ। శరణమీశం త్వాం వ్ర • జా
మ్యభీష్టం శివం త్వా మేవ యాచే సు • భాషితేన। సంయమిభి
స్సదై • స్సంప్రార్థితాం సానుకంపాం తవాభీప్సి • తాం మమ దశ।
గీ॥ భవ! మయాకృతా దుష్కృపా • పాప్మవార్య। సాధుమానససుఖోప
దే • శం కురుష్వ॥ ౯౩॥ 83

సంస్కృతము

సీ॥ భో! దేవ! గంగావి • భో! తవ చరణపూ జాద్యై సుమాగ్ధం
వి • శాలఘోర। కాంతారదేశే స • గాంతరే విజనే గభీరే తటా
కే చ • విశ్రమాయ। జడజన శ్చరణి స • సంప్రుల్లచేత స్స రోజ
మేకం రవి • తేజసే మ। హాత్మనే తుభ్య మి • త్యాలప న్నాథ స
మర్ప్య సహర్షోద • యం సుఖేన॥ గీ॥ దేవ! నో బుద్ధ్య ధాతు • మేవ
పాగి। గిరీశ! పాపవినాశ! సు • రేశవంద్య! ॥౯౪॥ 84

సీ॥ చలిగట్టుపట్టిచె • క్కులఁగ మ్మజవ్వాది మకరికల్ వ్రా
యు చే • మరితివా కొకా। మేలాపు కేళికై • మినువాఁక చెలి కోప
మూనినఁ ప్రబతిమాలు • చుంటివా కొకా। దారుకావన మౌని • దా
రారతికిఁ క్రియల్ మదిఁ జింత సేయుచు • మఱచితా కొకా। గారాపుము
ద్దుకు • మాయఁగుమారుని నక్కఁ గదియించి • సాకితా కొకా॥ గీ॥ యే
లరా! యేలరావు మొ • రాలకింప। పరుదు సింగార మొదవ • ద్రా
క్షవాహా!॥౯౫॥ 58

OFFICE OF THE REGISTRAR OF BOOKS MADRAS.

ఏకసమాసము

సీ॥ వాణీసమీరిత ♦ వీణానుగుణకమ నీయగానాలీ♦లా
లయమాన సారి సారసభవ ము ♦ రారి తాళమృదంగ ధిత్త ధిత్తా ధి
మిం ♦ ధిమిత శబ్ద నిర్వక్రకరసుధ ♦ క్ష్వేళాభ్రకభవ త్త కిటతాం
తకిటఝుం ♦ తకిటతాం త కిటతక తక్కిట ♦ కిటతాం తకధిక ధి
త్తధిగిణతోంద ♦ ధిగిణతోంద॥ గీ॥ ధిగిణతోం ఘనఘనమును ♦ ద్దీ
ప్తనాట్య। కలనమున కేశ మనస్కార♦ముల నొనర్తు॥ గిరి॥ 86

పంచపాది

సీ॥ విషమస్థలంబుల ♦ విషవహ్నిజలనగా రణ్యంబులందు ద
హో♦ రాత్రములందు। సంధ్యల మామక ♦ జ్ఞానకర్మేంద్రియా
ద్యన్యవధ్యానాంగ ♦ కావనంబు। సంపుగా నృత్త భవ ♦ చ్ఛక్రత్వ
ము తావ కాభీలపంచ♦ప్రేక్షికాంబ। కానలజ్వాలజ్వాల్య ♦ మానక్లీ
లాపూర్వ ఘోలాగ్రధారాక ♦ రాళకలన। మద్వైరివరుల భ♦స్మం
బొనర్చుత భవ ద్భవ శివ సాంబాది ♦ భవ్యనామ॥ గీ॥ జపకవచ
మేను దొడుగుత ♦ సకలవైభ। వముల మాకిడెడుగాత♦ భక్త
నేత॥ గిరి॥ 87

సీ॥ ధ్యానంబు సకలచ ♦ రాచరాంతర్యామి కావాహనము
జగ ♦ ద్వ్యాపకునకు। నర్ఘ్యపాద్యములు గం♦ గాపగావహునకు న
భిషేకమబ్ధిశ ♦ రాలయునకు।కుసుమాంజలి మహాభ్ర♦కుసుమశోభికి
ని గంధము గంధవహతనూ ♦ దారునకును। ధూప మున్నిద్రపవి♦
తాపసంసురభికి దీపంబు జ్యోతిస్స్వ ♦ రూపునకును॥ గీ॥ అమృతతుల్య
చతుర్విధా ♦హారమమృత। మూర్తికని భక్తి నొసగి కే ♦ లోడ్చి మ్రొక్కు
నీకు॥ గిరి॥ 88

సీ॥ శంకర భక్త వ♦శంకర తావక ధ్యానపసంతి యో ♦ గై
క లీల। ఘనహృదయారామ ♦ మున నఘజీర్ణ పర్ణములెల్ల రాల్చి

పుణ్యప్రవాళ| కలిత సద్గుణకోర ♦ కములు సముజ్జ్వల జ్ఞపవచనూన
సము♦ద్గతదిశల| సద్వాసనలు పర్వ♦ సరసభక్తి లతా నిచయము
జ్ఞానానంద ♦ మయసుధా మ॥ గీ॥ రందలహరీ విలాసంబు ♦ నొంది
సుస్థి| రైకసంవిత్ఫలో న్నతు ♦ లందు నౌర!॥ గిరి ॥ 89

సీ. సురమౌళిమకుటబం♦ధురరత్నకళికాస్ప దములగు పద
ము లొం♦దల ధరింతు । నగరాట్సుతాస్రఘ♦ణామణిమాలి కా కర
ముగునురమున♦నగలు గూర్తు । శక్తిత్రియ కటాక్ష♦వీక్షాసుధాబిం
దు సదనమౌవనమా♦నక్తిఁ గాంతు । గంగార్ఝరీచంద్ర♦ఖండ
భూమణమునో హరమగుశిరమున♦నలరు లిడుదుఁ॥ గీ॥ జూపుమా?
నీదుదివ్యస్వ♦రూపమిపుడు । కాంచి పూజింతు నెంతు భ♦క్తపరతం
త్ర! ॥గిరి॥ 90

ముఖారిరాగ పదగర్భితచిత్ర సీసము.

సీ రాజీవహస్తని♦రాజన మొసఁగద నానన మిటుజూపు♦
మా; మహాత్మ! । జాజులు మొదలుపు♦ష్పములఁ బూజలు సేతు
నంఘ్రుల నిటుజాపు♦మా; మహాత్మ! । డెందంపుటుయ్యాల♦ యం
దుంచి యూతు నీ యాకార మిటుజూపు♦మా; మహాత్మ! । చందన
శరదర♦విందసుందరకరు ణామృతమిటుజిల్కు♦మా; మహాత్మ!॥
గీ॥ అలగజాద్యసురప్రము♦ఖారిదివ్య । పదలసద్గానలోల! శి♦వా!
మహాత్మ! ॥గిరి॥ 91

అపంచవర్గ సీసము.

సీ. హరిశర! సురవైరి♦హర! హాలహాలహర! వరహీరహార!
శివా! సురేశ! । సారసశరసీరు♦హరిశరాహీశ! సౌరార్వలీలాశ♦
రీరసార! । శైలవిహారశి♦వాలోల! శార్వర హర!వృషవాహాశ♦ర్వా
వతారా! । శిలాసురవరారి!♦ శూలిసారసశర వైరి!విశ్వేశ్వర♦వారి

వాహ!॥గీ॥ వాహవాహారివాహ♦వాహవాయు । వారివరసుఖ! సు
రవార♦వందితాఘ్రి! ॥గిరి॥ 92

అనుప్రాససీసము.

సీ. కరిహరత్స్వరసిరు♦గ్గిరిహరచ్ఛరసురవర కరిహరిదర♦ద్గురు
శరీర! । పరిపరిపురహార♦ఖరకరగురుతర సురుచిరోత్కర పర♦శూర
సార!। సురసరిద్భరశిరో♦త్కర!ఖరాసురహరా!హర!ధరాధరవరా♦
కర!సురేంద్ర। వర!పరాత్పర!సురా♦మరవిరోధ్యురుశరా పరిహర
స్మరకరా♦స్ఫురణరాజ!॥ గీ॥ గౌరగౌరాఙ్గసార♦సారిధారి । రార!
నను గ్రోవ వేగ ని♦న్గొలిచినార!॥గిరి॥ 93

ద్వ్యక్షరి సీసము.

సీ. మనమున నిన్ను నే♦ మనమునను నేనూని నోమునో మే
మూన♦నోమునీన । నేను నుమామూని ♦నినునానానూన నామునిన్న
న్నని♦నమ్మినాను । మన్నన నన్నునో♦మన్నెమిన్న నిమ్మని నిన్ను ని
మ్మని నేను♦ నెన్నినాను । నిను ననూన మనోనమ్ర♦నుని నమన్ను నేను నా
మున నాముని♦నానినే న॥ గీ॥ మో, నమోనమయని వేడ్క♦మ్రొక్క
లిడుదు । ఫాలతలకీలితాంజలీ♦ప్రౌఢి మెఱయ॥గిరి॥ 94

పంచవిధాంధ్రపద్యగర్భిత చిత్రసీసము.

సీ. హర! హరిమార్గణా!♦పరభయంకరశౌర్య! సు, విభాసి
తాంగకా!♦రవిజవైరి! । వర వరదా!ఘనా!♦భవవిభాకరతేజ! సు, కృ
పావిలోకనా!♦ప్రకటచరిత! । ఖరకరిభంజనా!♦భరితకాండరసాత్మ!
సు, శివావిభూషణా!♦సోమనామ! । పుర! పురదారకా!♦భువనమోహ
నరూప! సు, విభూతిశోభితా♦ప్రవిమలాత్మ!॥ గీ॥ సూనలీలఁ జెలంగు
న♦నూనచంప । కాదులివె పూజసేతు నీ♦పాదములకు ॥గిరి॥ 95

ఇందుపంచకమాల.

చ. హర! హరిమార్గణా! పరభ♦యంకరశౌర్య! విభాసితాంగకా!
వరవరదాఘనా! భవవి ♦ భాకరతేజ! కృపావిలోకనా! ।

ఖరకరిభంజనా! భరిత ♦ కాండరసాత్మ! శివావిభూషణా! ।
పురపురదారకా! భువన ♦ మోహనరూప! విభూతిశోభితా!॥1

కవికంఠభూషణము.

హరిమార్గణా! పరభ ♦ యంకరశౌర్య! విభాసితాంగకా!
వరదా!ఘనా! భవవి ♦ భాకరతేజ! కృపావిలోకనా!
కరిభంజనా! భరిత ♦ కాండ!రసాత్మ! శివావిభూషణా!
పురదారకా! భువన ♦ మోహనరూప! విభూతిశోభితా! 2

కోకిల కాకము.

హర! హరిమార్గణా! పరభ ♦ యంకరశౌర్య! విభా!
వర!వరదాఘనా! భవ!వి ♦ భాకరతేజ! కృపా! ।
ఖరకరిభంజనా! భరిత ♦ కాండ!రసాత్మ! శివా! ।
పురపురదారకా! భువన ♦ మోహనరూప! విభూ! ॥ 3

క. హరిమార్గణా! పరభయం।
కరశౌర్య! విభాసురాంగ♦కా!వరవరదా।
కరిభంజనా! భరితకాం।
డరసాత్మ! శివా! విభూష♦ణాపురపురదా! (4)

గీ. పరభయంకరశౌర్య! వి♦భాసితాంగ॥
భవ!విభాకరతేజ!కృ♦పావిలోక
భరితకాండరసాత్మ! శి♦వా విభూష।!
భువనమోహనరూప!వి♦భూతిశోభి! (5)

95 టీ. పురపురదారకా, పుర=త్రిపురాసురులయొక్క, పుర=శరీరమును, దారకా=ఖండించినవాఁడా, ఇందుసూనలీలఁ జెలఁగు, సు, "సు" అను వర్ణము ఊనతక్కునైనలీలచేత, చంపకాదులు=చంపకవృత్తము మొదలగునవి యని యర్థము, సూనలీలన్=పుష్ప

విలాసచేతc, తెలంగు=చంపకము మొదలగు పూజాద్రవ్యములని యర్థాంతరము—

సప్తదశాంధ్ర పద్య గర్భితచిత్రసీసము..

సీ॥భరియింతు నెద నిన్ను ♦ సరసిజ చరణుని శరనిధి శరధిని♦ సదయహృదయు। స్మరియింతు మదినిన్ను ♦ సరససుచరితుని సరిదను సరణుని ♦ శరను నేతు। జపియింతు నెద నిన్ను ♦ సరభసశరభుని శర జలజరఘుని ♦ సామలోలు। సమసింతు తుద నిన్ను ♦ చరుభుగజరతు ని శరభవశరణుని ♦ పరమపురుషు। ॥గీ॥ వలయునెడల నిష్కృత్యయ♦ ములను బొల్లు। నిల్పరగు వృత్తసంతతి ♦ నిను భజింతు॥ గిరి॥ 96

[ఇందలి వృత్తములకు గొలుతునను క్రియ అధ్యాహార్యము]

(ఇందలి) అష్టమూర్తి వృత్తములు

సరసిజచరణుని శరనిధిశరధిని
సరససుచరితుని సరిదనుసరణుని 1
సరభస శరభుని శరజల జరఘుని
చరుభుగ జరతుని శరభవశరణుని 2

సప్తాక్షరైకపాదంబగు మదన విలసితమను ప్రథమవృత్తము

సరసిజచరణు౯ శరనిధి శరధి౯
సరససుచరితు౯ సరిదనుసరణు౯ 3

ద్వితీయమదనవిలసితం.

సరభసశరభు౯ శరజలజరఘు౯
చరుభుగ జరతు౯ శరభవశరణు౯ 4

చతుర్దశాక్షరైకపాదంబైన గర్భప్రహారణ కలితవృత్తము.

సరసిజచరణు౯ శరనిధిశరధి౯
సరససుచరితు౯ సరిదనుసరణు౯

సరభసశరభుఁ శరజల జరధుఁ
జరుభుగజరతుఁ శరభవశరణున్ 5
(దీనికి నెనిమిదవ యక్షరము విశ్రమము)

పంచ దశాక్షరైక పాదంబైన గర్భమణి గణనికరవృత్తము.

సరసిజ చరణుని శరనిధి శరధిఁ
సరససుచరితుని సరిదనుసరణుఁ
సరభసశరభుని శరజలజరధుఁ
జరుభుగజరతుని శరభవశరణుఁ 6

షోడశాక్షరైక పాదంబగు గర్భమధురగతి రగడ.

సరసిజచరణుని శరనిధి శరధిని
సరససుచరితుని సరిదనుసరణుని
సరభసశరభుని శరజలజరధుని
జరుభుగజరతుని శరభవశరణుని 7

ద్వాత్రింశదక్షరైకపాదంబైన గర్భహరిణగతిరగడ.

సరసిజచరణుని శరనిధిశరధిని
సరససుచరితుని సరిదను సరణుఁ
సరభసశరభుని శరజలజరధుని
జరుభుగజరతుని శరభవశరణుఁ 8

పంచదశాక్షరైకపాదంబగు గర్భ ద్విపద.

సరసిజచరణుని శరనిధిశరధిఁ
సరససుచరితుని సరిదనుసరణుఁ
సరభసశరభుని శరజలజరధుఁ
జరుభుగజరతుని శరభవశరణున్ 9

(వీటిఛందోలక్షణములగ్రంథవిస్తరమగుననిదెలుపనైతి. అప్పకవీయమునఁజూచుకొనవలయును.)

(మఱియు మదినమానంబు మొదలుగా నాదినుండి మఱలమఱల
జదివిన నెనిమిది కందపద్యములగును.)

క. సరసిజచరణుఁడు శరనిధి
శరధిఁడు సరససుచరితుని సరిదనుసరణుఁడు।
సరభసశరభుఁడు శరజల
జరధుఁడు జరుభుగ జరతుని శరభవశరణుఁడు. (10)

క. శరభవశరణుఁడు సరసిజ
చరణుఁడు శరనిధి శరధిని సరససుచరితుఁడు।
సరిదనుసరణుఁడు సరభస
శరభుఁడు శరజల జరధుని జరుభుగ జరతుఁడు. (11)

క. జరుభుగ జరతుఁడు శరభవ
శరణుఁడు సరసిజచరణుని శరనిధి శరధిఁడు।
సరస సు చరితుఁడు సరిదను
సరణుఁడు సరభసశరభుని శరజలజరధుఁడు. (12)

క. శరజలజరధుఁడు జరుభుగ।
జరతుఁడు శరభవశరణుని సరసిజచరణుఁడు।
శరనిధిశరధిఁడు సరసను।
చరితుఁడు సరిదనుసరణుని సరభసశరభుఁడు॥ (13

క. సరభసశరభున్ శరజల।
జరధుఁడు జరుభుగ జరతుని శరభవశరణుఁడు।
సరసిజచరణుఁడు శరనిధి।
శరధిన్ సరససుచరితుని సరిదనుసరణుఁడు॥ (14)

క. సరిదనుసరణుఁడు సరభస।
శరభుఁడు శరజలజరధుని జరుభుగజరతుఁడు।
శరభవశరణుఁడు సరసిజ।

చరణుఁ శరనిధిశరధిని సరససుచరితుఁ॥ (15)

క. సరససుచరితుఁ సరిదను।
సరణుఁ సరభసశరభుని శరజలజరథుఁ।
జరుభుగజరతుఁ శరభవ।
శరణుఁ సరసిజచరణుని శరనిధిశరధిన్॥ (16)

క. శరనిధిశరధిన్ సరససు।
చరితుఁ సరిదసుపసారుని సరభసశరభున్।
శరజలజరథుఁ జరుభుగ।
జరతుఁ శరభవశరణుని సరసిజచరణుఁ॥ (17)

టీ. సరభసశరభుని=వేగయుక్తమగు శరభరూపకుని, లేక సంతోషయుక్తమగు అనియు (రభసో వేగహర్షయోః) అని రత్న, శరజలజరథుని, శర=రెల్లు, జలజ=పద్మము, వీనివలె తెల్లనగు, రథుని=దేహముగలవానిని. (రథో దేహేపిసార్థస్సు)అని రత్న. (ఇది వర్గద్వితీయవర్ణము,) చరుభుగజరతుని, చరు=హోమయోగ్యమగు హవ్యమును, భుక్-భుజించునట్టి దేవతలయందును, అజ-బ్రహ్మవిష్ణులయందును, రతుఁ-ఆసక్తిగలవానిని, (అనగా ప్రేమయున్న), శరభవశరణుని, శరభవ-రెల్లునందుపుట్టిన కుమారస్వామికి, రక్షకుఁడైనవానిని, తండ్రిగావున (లక్షణయా) సంరక్షకుఁడని తాత్పర్యము. లేక శరభవ-ఉదకమందుపుట్టిన చంద్రునకు, శరణుని-గృహమైనవానిని, సర్వదా చంద్రుఁడు ఈశ్వరశిరస్సను నాకాశమునందు వర్తించువాఁడని తాత్పర్యము. (శరణంగృహరక్షిత్రోః) అని అమరము.

(1) ర థ బం ధ ము.

సీ. శ్రీమత్సురేంద్రసం◆సేవిత శ్రీగంధ తారకవిధు మరు◆ద్వన
జపిప్ప | లభవేందుకాంతక ◆ ళామూర్తి సర్వజ్ఞ! సోమ! మాధీశసం◆
స్తుత్య! శ్రీశ! | భవ! శివ! మునిమనో ◆ బ్జదివస్క రావ దేం దీవాసయు
గ్రగజో ◆ ల్లేశశోషి | తాఘమహార్ణవ ◆ హాటసీల శశ్వద్గళాభ క్తలోక
పా ◆ లన! మహాత్మ!॥ గీ॥ వరభుజగహార! విమలా బ్జ◆పరమమకుట!
స్తుతసుగుణమహాప్రభవ! ◆ సుమహితాత్మ!॥౧౭॥ 97

టీక॥ మరుద్వనజ, ఐరావతము పిప్పలభవ, పద్మము. (పిప్పల శబ్దము ఉదకమున కర్థమగునపుడు నపుంసక లింగము) అశ్వద్ధే పక్షి భేదేపి పిప్పలః। క్లీబంప స్త్రీ ఛేదాభేదే సలిలేపిప్పలీ కణా॥) అనిరత్న.

సంస్కృత షోడశదళపద్మద్విచతుష్కచక్ర గోమూత్రికా
బంధసమాసీ వృత్తాంధ్రవిచిత్రపద వృత్తగర్భిత చిత్రసీసము.

సీ॥ నిన్నునుతించెద◆ నెమ్మిన్ జలజ తార హారహీర,దరప్ర◆
భాభిరామ! | సన్నుతిం గైకొను◆జక్కన్ దర స్మేరసారథీరశరప్ర◆శ
స్తచక్రి | పన్నగభూషణ!◆ భక్తాదరా స్ఫారగౌరవీర వరగం◆గాధ
రా!వి | పన్నజనావన◆భావా!ఘన క్రూరదూర! మారహర వి◆స్తారచ
రిత! ॥ గీ॥ నిరుపమవిచిత్రపదసమా◆సీప్రవృత్త | ములు నను గృతా
ర్థుఁజేయుత◆కలుషహాంత!॥ ౧౮॥

ఇందుఆంధ్రవిచిత్రపదవృత్తము. అష్టాక్షరైకపాదము.

నిన్ను నుతించెద నెమ్మిన్, సన్నుతిం గైకొను జక్కన్
పన్నగభూషణ! భక్తా,పన్నజనావనభావా! [illegible]

(2) ఇందు షోడశదళపద్మ ద్విజతుష్కచక్ర గోమూత్రికాబంధ సంస్కృతసమానీ వృత్తము.

తార హార హీర దర స్మేర సార ధీర శర
స్ఫారగారవీరవర కుమారదూర!మారహార!.

పుష్పమాలికా పుష్పగుచ్ఛ బంధద్వయ కనకలతా వృత్త గర్భిత చిత్రసీసము.

సీ॥ పరిపరికరిదర!♦భవ!భవభయహార ! శరదరసుం; దర♦పర
మపురుష!। దరహార! సురవర♦ద!మదమదనహార! ధరణిరథా;కృపా♦
ధారహృదయ! । మురహరశర!నిను♦ముదమున మునుకొని జని దని
యర్; సర♦ నపసిద్ధ। వరసరణి రహి శి♦వ! నవనవకకల నలందలం
తుర్; మది♦నగనివాస!॥ గీ॥ అసమకనకలతాస్యూత♦కుసుమమా
లి । కాంచితానంతదీప్తిప్ర♦పంచవక్త్ర!॥ గిరి॥ 99

(3) ఇందు పుష్పమాలికా పుష్పగుచ్ఛ బంధద్వయ కనకలతా వృత్తము.

పరిపరికరిదర భవ భవ, భయహార! శరదరసుం
దర!హార!సురవరద!మదమ,దనహార!ధరణిరథా!
మురహారశర!నిను ముదమున,మునుకొని జని దనియర్
వరసరణి రహి శివ!నవన,వక కలనలం దలంతుర్॥

(4) గోమూత్రికా బంధము.

సీ. శ్రీమదుమారమ♦ణీమధురాధరా మృతపాన లోల!
పూ♦జితపరేశ। హరి శతధృతి మరు♦ద్వర శిరఃకోటీర మణి గణ
రాజస♦ద్ఘృణిపదాబ్జ। సోమరమాసమ♦ ధామ మరాళరా జితఫేన

జాలభా • జితపలాశ! పరిభృతశిశిగురు • చిరతరఃప్రాటీక మదగజ
రాక్షస • మణివిదారి!॥ గీ. తావకకథా సుధారస • ధార నా మ।
హాఘము లడంచుఁగాత గం• గాధినేత!॥ గిరి॥ 100

టీ. పరేశ, పరబ్రహ్మమైనవాఁడా! సోమరమా, అసమధామ
మరాళ, అరికాని లేక సోమ, రమా సమధామ, లక్ష్మియొక్క
సమానరహితమైన ధామా గృహము కాని, యర్థము. పరిభృత
మిక్కిలి భరింపబడిన శిశిగో, నవశశికిరణుఁడగుచంద్రునిచేత రుచిర,
మనోహరమైనవాఁడా! చంద్రశేఖరుఁడనుట. తరః, బలముచేత లేక
పరాక్రమముచేత ప్రాటీక. సంచరించుచున్న మదించిన గజాసుర
శ్రేష్ఠునిఖండించినవాఁడా! అని సంబోధనము.

నాగబంధ, కనకలతావృత్తగర్భితచిత్రసీసము.

సీ॥ సరసిజభవనుత • సదమలజలరుహ నిభచరణా; ఘన•నీల కంఠ।
దరకర సమదగ • జరథకుధ! • దవహుతవహామహా; స్ఫుర • ద్ద్రావ
నిలయ!। స్థిరకరకమలక! • పురహర! జితమదన! వహావహా; భువ • నప్ర
ధాన!। దరహరిభవరకృ • తిరతిబొాదలు మను • సమతధరణ; సమ • స్థక
లు పశ్న॥ గీ॥ తపనజాంతక! కనకల • తాయమాన । నాగబంధమ
హోరస్క! న•నుమనుపుము॥గిరి॥ 110

(౫) ఇందు నాగబంధకనకలతావృత్తము—

సరసిజభవనుత సదమల జలరుహనిభచరణా। దరకర సమద
గజరథకుధ! దవహుతవమహా స్థిరకరకమలక! పురహార!జితమదన
వహావహా।దరహరిభ వరకృతిరతిబొాదలుమను సమత ధరణ॥

టీ. దరకరసమదగజరథకుధ— దరకర, భయంకరుఁడైన మద
యుక్తముగు గజాసురునియొక్క రథ, దేహమే కుధ, రత్నకంబళిగా

గలవాడా! గజచర్మాంబరధారి యనుట (గజపృష్ఠాస్తీర్ణచిత్రదిశ్యై
వేణ్వంకుశే కుథః)అనిరత్నమాల॥ దవహుతవహా మహః, అరణ్యాగ్ని
వంటి మహః, పరాక్రమము లేక తేజస్సు గలవాఁడా! (కాంత్యుత్స
వౌతుమహసీ పుమాంశ్చే స్మహ ఉత్సవే)అనిరత్న॥వహావహా వృష
భముయొక్క మూపురమే వహ, వాహనముగా గలవాడా! (గవాం
స్కంధే గవాశ్వానే వాహనే వవనే వహః)అనిరత్న। 101

యీవృత్తమునకు 13వర్ణముయతి. హేవరకృతి, యీకృతి రతిఁ,
నీయొక్క ప్రేమచేత ధరఁ, పొదలుఁ, అనున్, అనిగాని లేకకృతిఁ
రతిఁ, ధరఁ, పొదలుము అను, అనుగు సమత సంబుద్ధి సమాన
నిశ్చయుఁడనుట. తశ్శబ్దము నిశ్చయార్థకము. లేక,సమతన్, పండితపా
మరసమత్వము చేత పొదలు మనుగుని ప్రార్థనము. యీపక్షమున
అను, అనునది హలవసానము గనుక ముద్రాలోపము—

ద్వచతుష్కచక్ర గోమూత్రికాబంధ విచిత్రపద, శరబంధ
సమానీవృత్తయుగళ గర్భిత చిత్ర సీసము.

సీ. దేవనదీవరదీప్తి: గిరిశ, వీరభద్రపుత్రసుధా; వినిద్ర
చరిత! భావభవాశువిఫాలా; కులిశ,సార గాత్రశూలిహరా; సుక
ర!మహాత్మ! దేవనతావనదీనా;పహా, వీరభద్ర పత్రబుధా;లిపాల
విశద! భావభానాశుచిఫాలా; సదా, ధారశాత్ర వాలిహరా; విచి
త్రపదమ ॥గీ॥ ధురసమానీపవృత్తమున్గమునన్న! గృతార్థుఁగావిం
చుగాత గంగాధినేత!॥ గి॥ 102

(6) ఇందు ద్వచతుష్కచక్ర గోమూత్రికా బంధవిచిత్ర పదము.

దేవనదీవరదీప్తి! భావభవాశువిఫాలా!
దేవనతావనదీనా! భావభవాశుచిఫాలా॥

(7) ఇందు శరబంధ సమానీవృత్తము,

వీరభద్రపుత్ర! సుధా। సారగాత్ర! శూలి! హరా!
వీరభద్రపత్ర! బుధా।ధార! శాత్రవాలి హరా!॥

ఈ రెండును అష్టమ ఛందంబగు ననుష్టుబ్జనితములు.

టీ. వీరభద్రపుత్ర, వీరభద్రుండే పుత్రుండుగాఁ గలవాఁడా! భావభవాసువిఘాలా- భావభవ, మన్మథుని అసు, శ్రీఘ్రముగాను విఘాలా, తుంచివేసినవాఁడా! వీరభద్రపత్ర। వీర, శ్రేష్ఠమైన. భద్ర, వృషభమే పత్ర, వాహనముగాఁ గలవాఁడా! (పత్రం స్యా ద్వాహనే పర్ణే పక్షేచ శరపక్షిణోః అని విశ్వము.)

చక్రబంధ శార్దూలవృత్తగర్భితచిత్రసీసము.

సీ. రక్షోభిమర్దన ♦ శ్రీక్షమాధిపతి శస్త్రాసుప్రభాసుభ్ర ♦ సం; స్తుతాంగ!। రక్షాసుహేతుప ♦ రాగరమ్యపదప దాత్మకల్పధీకృత్ప్ర ♦ దా!; మహాత్మ!। దక్షాసు శర్వశ ♦ మక్షమాదిపద విద్యా విశ్వ భూతిష్వ ♦ సా; గిరీశ!। సాక్షసత్సారమ ♦ హారవీందుదవభీ సంపర్క దావాబ్ర ♦ సా!; సురేశ!। గీ. అలత్రుతీయార్ణవరసమా ♦ హార ముగ్ధ। సరణి నే తెంచు శార్దూల ♦ చక్రహారి ॥౩౧॥ 031

(8) ఇందు చక్రబంధ శార్దూలవృత్తము.

రక్షోమర్దన శ్రీక్షమాధిపతిశస్త్రాసుప్రభాసుభ్రసం
రక్షాహేతుపరాగరమ్యపద పదాత్మకల్పధీకృత్ప్రదా
దక్షాశర్వశమక్షమాదిపదవిద్యావిశ్వభూతిష్వసా
సాక్షసత్సారమహారవీందుదవభీసంపర్కదావాబ్రసా.

టీ. విద్యావిశ్వభూతిప్రసా, విద్యలయొక్క విశ్వ, సమస్తమైన భూతి, సంపదలుగల ప్రసా, తోఁబుట్టువుగలవాఁడా!(సర్వవిద్యాస్వరూపిణియగు సరస్వతి ఈశ్వరుని తోఁబుట్టువని పురాణప్రసిద్ధము) సాక్షాత్స్మరమహారవీందుదవ, అక్షత్ నేత్రములైన రవీందు దవులతోఁ గూడినవాఁడా!యని సం॥ అల, ప్రసిద్ధమైన తృతీయార్ణవ. సురాసముద్రముయొక్క రస, ఉదకముయొక్క(అనఁగా మద్యము యొక్క)మా, సంపత్తును ఆహార, ఆస్వాదించినట్టిముగ్ధ, మూఢునియొక్క సగణశ్రీ, రీతివంటిరీతిచేతను ఏతెంచు శార్దూలచక్ర, వ్యాఘ్రి సురసైన్యమును హారి, హరించినవాఁడా! తృతీయార్ణ, (ప్రతిపాదమునందలి మూఁడవవర్ణమును వర, శ్రేష్టమగునట్లు సమాహార, లెస్సగాఆహరించుట వలన (అనఁగా) వదిలి వేయుటవలన ముగ్ధ, సుందరమైన సరణిచేత వచ్చుచున్న శార్దూల చక్రబంధముచేత మనోహరుఁడా!

(9) రథ బంధ ము.

సీ. ఘనసువర్ణస్ఫూర్త • కంబు శ్రీపాదంబు వృత్తవిభ్రమమ
లి• హృద్యమొప్ప। సద్గుణామల సర•సస్ఫూర్తిచే సుధాతుల్య మాధు
ర్యంబు • దోప శ్రీవ। ర విరించి ముఖమరు • త్ప్రవరనరా! నీదు
దివ్యకటాక్ష సం•ల్లేశలీల। గరిమ సుశ్లోకము • క్తాశతానశ్వర హారం
బధికభక్తి • నమరఁ గూర్చి। గీ. రహా నిడితి నీ విది ధరించి • రమణ
రుచుల। దివి భువి న్విను తస్థితి• దేల నును ॥గిరి॥

సీ. ఆశ్లేషలీలల • యందుఁ గర్కశగతి హృదయంబు నొత్త
క ముద మొసఁగు। శయ్యా పరివర్తన • సరణి గుణస్ఫూర్తి చిక్కు
లుగా కర్థ•సిద్ధిఁజేయు। నతులపరిబంధసం • గతులఁ దూలక నవ్య
సాహిత్యకలన కె • చ్చరికఁ దెల్పు। మృదుపదన్యాస సం• పదల

జిరాకీక విశ్రమస్థితుల సం ♦ ప్రీతిఁ జేయు। గీ. గాన నార్యాను కూ
లతఁ ♦ గడు జెలంగు। నట్టియీ శతకపుహార ♦ మరుతఁ దాల్పు ॥గిరి॥

సీ. సత్సంప్రదాయని ♦ స్తంద్రశైలిఁ జెలంగి సుగుణగణంబుల ♦
సొంపుఁ జూపు। కమనీయలసదలం ♦ కారలీల మెలంగి సతత పవిత్ర
సం ♦ గతుల నెఱపు। సాధువృత్త కలాప ♦ సరణులఁ జెలువొంది వి
నుత లక్షణముల ♦ వెలయుచుండు। భవ్య సువర్ణప్ర ♦ భావిభ్రమముఁ
గాంచి నిఖిలార్థ రేఖల ♦ నెగడుచుండు। గీ. ప్రథితకళ్యాణి శుభవా
ణి ♦ మధురవేణి। కరము మత్కవితా కన్య ♦ కరముఁగొనుము॥గిరి॥

[అనుష్టుప్ శ్లోకద్వయగర్భిత సీసము]

సీ. "మంగళంభక్తకా ♦ మాయ; సు, శ్రీమతే శశిమౌళయే;
మహో ♦ జ్వలకలాయ। సత్కృపాసారని ♦ స్తంద్ర, సు, సింధవే మమ
బంధవే; నగ ♦ మందిరాయ। దివ్యకోటీరసం ♦ దీప్త; సు, రత్నదీపక
లాంఘ్రియే మౌని ♦ భావగాయ। గౌరీసమాశ్రితాం ♦ గాయ సు
శంభవే శుభమంగళం; సదా ♦ శుభకరాయ। గీ. మాధవప్రియ సు
శ్లోక ♦ మహితమంగ। ళం శివంకర! తే"యని ♦ లలి నొసఁగుదు ॥గిరి॥

గర్భస్థమంగళశ్లోకములు.

మంగళం భక్తకామాయ శ్రీమతే శశిమౌళయే।
సత్కృపాసారనిస్తంద్రసింధవే మమబంధవే॥ (1)

దివ్యకోటీరసందీప్త రత్నదీప కలాంఘ్రయే।
గౌరీసమాశ్రితాంగాయ శంభవే శుభమంగళం॥ (2)

గద్యరూపసీసము

సీ. పరికటితభక్తి పూ • ర్వముగఁగాత్యాయన సూత్రభర
ద్వాజ•గోత్రపాత్ర, విప్రవంశ గ • భీరార్ణవక్షపా మిత్రలక్ష్మ
పతి • పుత్ర వీర! భద్రసుధీవర • పౌత్రబుధజన విధేయ శ్రీరామా
భి • ధేయకృతము, కల్యాదిరసనిధి • గ్రహవేద సంఖ్యాక మదన
వత్సర చైత్ర • మాస శుక్ల, గీ. పంచమీ పద్మినీపతి • వారము
నను, నీ కొసంగితి నీకృతి • లోకరక్ష!॥౧౨॥

శ్రీమదుమామహేశ్వరార్పణమస్తు శ్రీశ్రీశ్రీ

(బంధలక్షణములు గ్రంథ విస్తరమగునని యిందుఁదెలుపనైతి.)

ఉమామహేశ్వర శతకమందున్న పద్యములకు

లఘు టీక.

(2) వనజభంజన మహాంబకములు—వనజ, ఏనుగును అనగా గజాసురుని భంజన, కొట్టివేయుచున్న మహాంబకములు, గొప్ప బాణములని ఈశ్వరపక్షము. పద్మములను భంజించుచున్న గొప్పనేత్రములని పార్వతిపక్షము. ని॥ క్లీబేఽబ్జే వనజం మూర్ధ్నపక్షే స్త్రీ కుంజరే పుమాన్ అనిరత్నమాల.

చిత్రక ప్రభలు—తిలకముయొక్క ప్రభలనగా కాంతులని పార్వతిపక్షము. తిలకరూపకమైనప్రభలనగా నగ్నిజ్వాలలని ఈశ్వరపక్షము ని॥ భా జ్వాలయోః ప్రభా అని రత్నమాల.

(4) సుకుమార శకలమోదక మహాశి—సుకుమార శకలములనగా నామాల చెరుకుముక్కలు. వీనిచేతను, మోదకముల చేతను, మహాశి యనగా వేడుక ననుభవించు వాడు ని॥ పుండ్రేక్షౌ నాత్రిషు మృదౌ సుకుమారః అని రత్నమాల. మహాఉద్ధవ ఉత్సవః అనిఅమరము.

(5) పంచమామ్నాయ ప్రపంచ వాణీరాసు, వ్యాసుసద్గుణమణి వ్యాసుదలతు–పంచమామ్నాయ,భారతమనెడుప్రపంచ,లోకమునకు వాణీరాసుడు, బ్రహ్మవంటివాడు. ని॥గోప్రకీడారతౌ రాసః అనిరత్నమాల. సద్గుణమణివ్యాసుడ యోగ్యమైన గుణములను మణులయొక్క విస్తారముకలవానిని ని॥వ్యాసౌ విస్తారతాపసౌ అనిరత్నమాల.

(6) అబ్జాబ్జజాబ్జాంబ కాబ్జాబ్జభాస్వర—అబ్జ, పద్మము అబ్జజాబ్జాంబక— అబ్జజ, బ్రహ్మయొక్క అబ్జాంబకా, శ్రీ సరస్వతి

అబ్జ చంద్రుడు అబ్జ, శంఖము వీనివలె భాస్వర, ప్రకాశించువాడా అనగా ధవళదేహుడనుట.

భాస్వరహాఃశుచి భాసురాక్ష—భాస్వర, సూర్యుడు (భాసాం వరః భాస్వరః) ని॥ అబ్జోధన్వంతరేచంద్రే నిమళే శంఖపద్మయోఃఅని రత్నమాల.

(7) నతధనూద్ధతవిధోచిత మేరునగరాజ—ఇక్కడధనుశబ్దము కారాంతము. పుంలింగము "ధనుర్వంశవిశుద్ధోపి నిర్గుణః కింకరిష్యతి" అని ప్రయోగము.

నగరాజహారసన్నహన సుహిత—నగశబ్దము సర్పమునందు వర్తించునుగనుక నగరాజ. సర్పరాజములయిన హారములయొక్క సన్నహనమందు అనగా కూర్చుటయందు సుహిత మిక్కిలి యిష్టమయిన వాడా! ని॥ అగో నగశ్చ భుజగే నాభౌభూరుహే భూధరే అనిరత్నమాల—సుహితోఽతిహితే తృప్తే అనియు రత్నమాల.

దివ్యపరిబర్హ— దేవతలనెడు పరివారము, లేక దేవతలే పరివారము కలవాడా!

పరిబర్హతిలక—అగ్నిరూపకమైన తిలకముయొక్క శోభచేత ప్రకాశింపబడుచున్నవాడా! ని॥ పరిబర్హో రాజ యోగ్యవస్తున్యగ్నౌ పరిఛదే అనిరత్నమాల.

వృషరాజవిస్మయభేద వితత—వృషశబ్దము ధర్మమున కర్థముగావున వృషరాజనగా ధర్మరాజు యముడు. అతనియొక్క విస్మయ, గర్వముయొక్క భేద, భేదనముచేత వితత, వ్యాప్తమైనవాడా! ని॥ వృషోధర్మో క్షపుంభేదరేతశ్శక్రాఖువాజిషు అనిరత్న॥ కీలశబ్దముశివునకర్థము (జ్వాలేస్థాణౌద్వయోః కీలః.) అనిరత్నమాల.

(8) ధీరారిఘనవార=నీకు—ధీర, ధైర్యముగల అరి, శత్రువులనెడు ఘనవార, తుంగసముదాయమునకు వారాహ, వరాహ

సమూహసంబంధమైన (సత్ + హీర) సూ॥ (ఘుయోహోఽస్యత్రగస్త్యాం) సద్గీర శ్రేష్ఠమైన సింహముయొక్కయు హీరాది గరుత్మంతుని యొక్కయు శౌర్యమువంటి శౌర్యముగలవాడా!

హారాంబు=నీకు—హార, ముక్తాహారములు అంబుభవ, పద్మములు తార, వెండి తారా, నక్షత్రములు శరత్సార సారాణి, శరత్కాలచంద్రుడు, వలె ధావళ్యముగల దేహముగలవాడా!

నేలాశివేల=నీకు—మిత్రవినాశిన ప్రళయకాలమందలి కాలాభరణ, మృత్యువునకు ఆభరణమైన హాలహలాశనాద, హాలాహలము నెడు అన్నమును అద, భక్షించినవాడా!

క్రూరాసుర=నీకు—క్రూరులైన రాక్షసులయొక్క విహారమును హార, హరించుచున్న, (అనుపమ వీరులైన) వీరాత్మ జాత, వీరభద్రుడను కుమారుడుగలవాడా!

(9) సారంగధర=విపక్ష— సారంగమును ధరించిన వాడా, మిత్రి సారంగధరచక్రి, సూర్యచంద్రులు చక్రములుగాగల వాడా సారంగరూప రాక్షసుడు, గజాసురుడు.

రజితభూధర=వక్ష—రజితశబ్దము బంగారమునకును వెండికిని ముత్యాలహారమునకును పేరు ని॥ రజితం ధవళే త్రిషు క్లీబం హారే దంతిదంతే నక్షత్రే హేమ రూప్యయోః అనిరత్నమాల.

గాంగేయ=హృదయ—గాంగేయశబ్దము, భీష్మునియందును, కుమార స్వామియందును, వర్తించును. ధామమన తేజస్సు పరాక్రమము వామశబ్దము సుందరమునకర్థము. వామావర్థ్యాం సవ్యరమ్య ప్రతీపేష్వేవ వాచ్యవత్ (విశేష్యలింగము)

ప్రహ్లాద=మాంగ— ప్రహ్లాద, సంతోషరూపమైన గురు, గొప్పదేహముకలవాడా! ఆనందస్వరూపు డనుట. ప్రహ్లాదునితండ్రిని దహించిన విష్ణువుయొక్క పూజకు స్థానమైనశిరస్సు కలవాడా!

(10) నగరాజ=మోస్తు—నగరాజ, శేషుడు భూషణముగా గలవానికొఱకు—ఖగరాజ, దైవత శ్రేష్ఠులనుపోషించువానికొఱకు భసిత, ప్రకాశమానమైన వేషముగలవానికొఱకు—నమోస్తు.

(12) తొలుపోల్త=గూడి—ఇందు విష్ణువుయొక్క దశావతారములును దెల్పబడియె. అనిమిషస్తుత రూపమునన్, దేవతల చేతస్తుతింపబడిన రూపముచేత ముందుముందుగా ఆడి, నటించియని శివపరము. అనిమిష మత్స్యముయొక్క స్తుతమైన రూపముచేత అనగా మత్స్యరూపచేత ముందు,ముందుగా ఆడి,విహరించి యనివిష్ణుపరము.

వామనాకారాత్మజ, వామనస్వరూపుడైన కుమారునియొక్క అనగా గణపతియొక్క నిర్మలమైన స్థితిన్ ఉనికిచేత లేక వ్యాపారముచేత పొలిచియని శివపరము. వామనాకృతిగల ఆత్మ, శరీరమందు జ, పుట్టిన నిర్మలమైనస్థితిచేత పొలిచియని విష్ణుపరము. కరిపురంబు గజాసురునిశరీరమనిశివపరము. హస్తినాపురమని విష్ణుపరము. వృషవాహనము, తురగవాహనమని విష్ణు కలికావతారము. బుద్ధతను, జాగరూకతగల వాడౌటచేతను అనిశివపరము.. బుద్ధదేవుడౌటచేతను అనివిష్ణు.—

(13) కరిరాజవరద—కరిరాజ వరదనైఖరులు మొదనగునవి ఈశ్వరునకు అయిష్టము. సారంగహరణ ప్రశస్తి, మారీచమాయా స్వరూప సారంగమును హరించుట సారంగమును భరించు శివునకు నిష్టముకాదనుట.

(14) మొఱకులౌ, మూఢులైన కఱకు, కఠినులునుయిన అనగా దయాశూన్యులైన బల్లెఱుకు మిక్కిలి తీక్ష్ణములైన(కడు+ఎఱుక) కట్టెఱుక రాపౌజులదొర ఎఱుకలలో మిగులశ్రేష్టమైన సైన్యములకుదొర నాగ,అనునట్లుబరగువాని(మాయాకిరాత వేషుని)

(15) సారంగసంశ్రయోజ్జ్వలుని=సమాఖ్యు-సారంగసంశ్రియ, లేడి యొక్క ఆశ్రయముచేత ప్రకాశించువానిని (తారావర, సారస, చంద్ర, అబ్జ అను సత్, శ్రేష్ఠమైన సమాఖ్యుడు పేరులుగలవాడు చంద్రుడు) తారావర, చంద్రుడు సారస, పద్మము చంద్రి హా తికర్పూరము అబ్జ, శంఖము వీటి వలె శ్రేష్ఠమైన కీర్తిగలవాడు శివుడు. సమాఖ్యాశబ్దము కీర్తియందును నామమందును వర్తించును.

(19) భీమా=రార—భీమా, భీమనాముడా! అనిసంబుద్ధి, రణోద్దామభీమాసురవిరామధామా— రణ, యుద్ధమందు ఉద్దామ, అధికమగునట్లుగాను, భీమ, భయంకరులైన, అసుర, రాక్షసులయొక్క విరామ, విశ్రాంతిగలిగిన ధామా, పరాక్రమముగలవాడా! అనగాయుద్ధమందతి భయంకరులైన రాక్షసులయొక్క పరాక్రమమును అడచువాడాయని యర్థము. వినుతభూమ, స్తోత్రముచేయబడిన వేషముగలవాడా, (భూమా అనిశబ్దము)వామవామ, వామభాగమందు స్త్రీగలవాడా! సోమా, సోమ నాముడా పరంధామధామా, బ్రహ్మస్వరూపమైన తేజస్సునకు గృహమైనవాడా, సురగ్రామ సామాలపనకామ — సురగ్రామ, దేవ సమూహము యొక్క సామాలపన, సామవేద వాక్యములయందు, కామ, కోరికగలవాడా! సోమధామ, చంద్రునకు గృహమైనవాడా, లేక చంద్రునివంటికాంతి గలవాడా. ఫాలాఽహితవిలోలకీలా, ఫాలమందు కూర్చబడిన మిక్కిలి చలించుచున్న అగ్నిజ్వాలలు గలవాడా! సుగుణశీల హేలా, మంచిగుణములే స్వభావముగా గలిగిన విలాసలుగలవాడా, భువనజాల కాలవాల— భువన జాల, లోకజాలములకు ఆలవాల, ఆధారమయినవాడా, (జాలశబ్దమునకు స్వార్థమందు కప్రత్యయము)ధీరా, ధైర్యముగలవాడా— సమిద్ధీరశూరా, సమిత్, యుద్ధమందు హీరశూరా, సింహపరాక్రమము గలవాడా! కలిత

హీరహారా-కలిత,కూడికొనిన హీర, సర్పములే హార, హారములు
గా గలవాడా!కలుషహారకారవీర-కలుష,పాపమును హారకార,సంహా
రముచేయువారలలోవీర,ఉత్తముడవైనవాడా.ని॥(సుభటోత్తమయో
ధ్వరః) (హీరస్సింహాహివజ్రేషు) (గ్రామఃపల్యాంస్వరేబృందేత్వయం
శబ్దాదిపూర్వకః ధామజన్మప్రభాస్థాన ప్రభావసుఖసద్మసు) అనిర
త్నమాల. కాలకాల, కాలునకు, అనగా యమునకు యమునివంటి
వాడా! కకుప్పాలజాలపాల, దిక్పాలక సముదాయమును పాలించువా
డా!మారమార- మార, మన్మథునకు మార, మారకుడా! కుమార
కుమార, కుమారస్వామి కుమారుడుగా గలవాడా! సర్వత్రిసంబుద్ధి.

(20) కరసారస=భాంగ—కరసారసకురంగ, కరపద్మమందు
లేడికలవాడా! హరిసారసరథాంగ — హరి, సూర్యుడును సారస
చంద్రుడును రథాంగ, రథచక్రములుగా గలవాడా! ని॥ అథ సార
సం, పద్మేనాతుఖగే చంద్రే, అని రత్నమాల.

(26) సాయమారంభ=మలర—తనరు శ్రీగిరి మల్లికార్జున సుం
ధాంశుమూర్తివనుటచే,- శ్రీశైలమల్లికార్జున నామకుడవైన సుధాం
శు,చంద్రునివంటి మూర్తిగలనిన్ననియు,† శ్రీ, శోభాయుక్తమైన గిరి
ఒకానొక పర్వతమందలి మల్లికా, మల్లెపువ్వైన † మల్లెతీగతో
చుట్టుకొనిన మద్దిచెట్టుతో సమానమైన సుధాంశుమూర్తి యని
యును. అర్జున, తెల్లనయిన సుధాంశుమూర్తి, అమృతకాంతులు
గలరూపముగల నిన్నును అనుటచేత ఈశ్వరపరముగాను మల్లెపువ్వ
పరముగాను అర్థద్వయము చెప్పవలయును. సాయమారంభ జృంభా
యతస్థితిబొల్చి, సాయంసంధ్యా ప్రారంభకాలమందు జృంభ, జృం
భణముయొక్క (జృంభస్తు జృంభణే అని రత్నమాల.) అనగా
నాట్యము చేయుట చేత భక్తానుగ్రహకము యొక్క ఆయత
విస్తారమైన, స్థితినిబొల్చియని, శివ॥ సాయంకాలమందు వికాసము

క్క-అధిక స్థితిని బొల్చుయనియు మల్లె॥ శ్రుతిశిరస్థాన సంగతివహించి-శ్రుతిశిరః, వేదాంతములనెడు స్థానముయొక్క-సంగతి వహించియని శివ॥శ్రుతి, చెవులయొక్కయు శిరః, శిరస్సులయొక్కయు స్థానముల యొదుసాంగత్యమును వహించి యనిమల్లె॥భ్రమరాభిరామ విభ్రమముచే నొప్పారి-భ్రమర, భ్రమరాంబికకు అభిరామ, మనోహరమైన విభ్రమముచేత, విలాసచేతనొప్పారియనిశివ॥ భ్రమర,తుమ్మెదలకు అభిరామ, మనోహరమైన విభ్రమముచేతననిమల్లె॥సద్వాసనా యోగ్యరసమిమీాత్రి-సద్వాసనా,సత్పురుషభావనచేతనైన యోగ్య, యోగ్యమైనమార్గమునుమీారి,అతిశయించిఅనిశివ॥మంచివాసనచేతయోగ్యమైన విషణికీతిని మీాఱియనిమల్లె॥ భోగిరాట్భూషణ ప్రభలనెన్నిక కెక్కి- భోగిరాట్, శేషుడైన. భూషణ,అలంకారముయొక్క- ప్రభలు,కాంతుల చేతఎన్నిక కెక్కియనిశివ॥ భోగి పురుషులకు అలంకార కాంతుల చేతననిమల్లె॥ సుమనః ప్రపూజ్యభావమున జెలగి-సుమనః, దేవతలకు ప్రపూజ్య, మిక్కిలి పూజచేయదగిన భావమున, వ్యాపారముచేత జెలగియని శివ॥ పుష్పములలో శ్రేష్టమైన స్వభావముచేత ననిమల్లె॥ సుగుణగణాధార శోభలం జెలరేగి, మంచిగుణములయొక్క అనగా సత్వరజస్తమోగుణముల యొక్క గణమునకు ఆధారమైన శోభలచేతననిశివ॥సు, తెల్లనైన గుణ గణ, సూత్రసంతతులకనిమల్లె॥ మారమహిమల సొంపుదాల్చి—సు, యోగ్యమైన కుమార స్వామి యొక్కమహిమలనిశివ॥ సౌకుమార్యముయొక్క మహిమలని మల్లె॥ ఇట్టి నిన్ను సేవింతునని యన్వయము.

(27) నీలకంధర శబ్దము— ఈశ్వరుని యందును, వర్షాకాల మేఘమందును వర్తించును.

(28) నీలకంఠ శబ్దము—ఈశ్వరునియందును, నెమలియందును వర్తించును.

(42) సారక్షి సుందరి=సరసి—సార + ఋషి సారక్షి, సుర సంబంధులైన సప్తమహర్షులయొక్క సుందరి, స్త్రీలకు జారుడైన హుతాశన అగ్ని హోత్రుని కనుదోయిన, కలువ వంటికంటి యందద్ది కొనిన యనగా ఫాలలోచన మందుంచికొనిన నీదయా రసమును తలచి

కుండలి నీరతిగూ=టరసి — కుండలినీ అనగా, ఆదు సర్పమునుకుండలేష్టి జేసినవానీ భార్యయునుగాన-రతిగూడిన అతనిన అతనినే అని ఏవకార్థకము. హీనుర ఆనియును అహీను, అహి సర్పములకు ఇను, ప్రభువైన శేషుని హారరూపకముగా నక్కునగదియించుట, వక్షస్థలమున జేర్చికొనుటఅనగా భక్తులదోషముల గణింపని వాడని ఫలితార్థము.

(45) పసిడిపూ=సేతు.—వెన్నుని మెఱుంగు వేసంపు వెలంది, విష్ణుమూర్తియొక్క ప్రకాశమాన వేషమైన వెలందిన, గజన్మోహ నావ తారమును అరిసి, చూచి తక్కిన సీసపాదములు వెలదికి విశేషణములు.

(51) హారసా=ఢ్యైన — హార, ముత్యాల హారము సారస చంద్రుడు తారక, నక్షత్రములు అంభోజ, పద్మములు కాంభోజ, శంఖము కాంభోజరద, ఏనుగుదంతము వీనివలె తెల్లనైన కామనీయు, సౌందర్యముకలవానిని. ని॥ దే శేభ శంఖాః కాంభోజాః అనిరత్న॥ కందర్పక చతుర్థకాదంబ, కందర్పకచతుర్థక కాదంబ, మన్మథునియొక్క నాల్గవబాణము (మల్లెపుష్పము) హంసలు కాదంబ వహనతీ, హంస వాహనముగాగలనతి సరస్వతి వీరియొక్క కాంతివంటికాంతి గలిగిన హాసనుర, మందహాసము గలవానిని కాదంబో కలహంసేషూ అని రత్న॥ మృగరాట్, సింహముయొక్కయు తత, వ్యాప్తమైన గ్రీష్మ ఖరరాజ, గ్రీష్మర్తు సూర్యునియొక్కయు ఖగరాజ, గరుత్మంతుని యొక్కయు ఖగరాజఖడ్గ, ఇంద్రుని వజ్రాయుధము యొక్కయు

విక్రమము వంటి, పరాక్రమ విహారము గలవానిని వమూరిరథ ధుర్య, శ్రేష్ఠమైన మాధుర్యమును వహించిన సురసాల కల్పవృక్ష ఫలములు సురసాల, తియ్యమామిడి సురసాల, చెరుకు వలె మధురమైన చరిత్ర గలవానిని.

(56) అవతంస=గాక—అవతంస గరిమంబున్, శిరోభూషణమైన బాలచంద్రునియొక్క గరిమమును అళికంబు, పార్వతియొక్క లలాటము అదలించున్, భయపెట్టుననుచు భూషణంబుల తోడన్, అలంకారములతోడ అనగా సర్పములతోడ ఆగు, పతియొక్క నాగారు పోరుననుచు, కరగతమైన లాంఛనముయొక్క అనగా కురంగముయొక్క క్రమమును, రీతిని కనుగవ, నేత్రయుగళము ఎన్నున్ అనునే, యిట్లు అనుచు గాభోలునని సర్వత్ర చేర్చుకొనవలయును. మిత్రాంశు గతిదూరు మేనిచాయలు- మిత్ర, స్నేహితుడైన విష్ణువుయొక్క అంశు, కాంతులయొక్క అనగా నీలవర్ణముయొక్క గతిన్, రీతిని మేనిచాయలు,సతియొక్క శరీరకాంతులు దూరుననుచున్,ఇక్కడ పార్వతియొక్క దేహకాంతులు నలుపని యభిప్రాయము.(మాతా మరకతశ్యామా) అని యున్నది గాన, లేక విష్ణువుయొక్క అంశు, వస్త్రముయొక్క గతిన్, రీతిని అనగా వస్త్రకాంతులను పీతాంబరుడుగావున పచ్చనిచాయలను అనియును (గౌరీం సువర్ణవర్ణాభాం)అని యుంటచేత. సతికర్ధతను వాసగితివి. అయినను అళికాదులు అవతంసాదులను తిరస్కరించుచునే యున్నవనుట.

(59) వేణియందమున—జటయొక్క అందముచేతను భ్రాంతి, విభ్రమమున, కనుబొమ్మల యొక్క విలాసలచేత నగచాప రూపము—నగ సర్పముయొక్కయు చాప, ధనస్సు యొక్కయు రూపమును, అని క్రమాలంకారము నగచాపుడనగా, పర్వతమే ధనస్సుగా గలవాడు ఈశ్వరుడనియు అతని రూపమును గొనుటయు,

గ్రహించుటయునని యర్థము.(అగో నగశ్చ భుజగే నాభా భూరుహి భూధరే) అని రత్న,

(61) మదిగనక=నిలిచె—శత్రుదర్శనమాత్రమున బయగెత్తు బాణమును బుట్టినమాత్రగందుదేరు పూగుత్తులును అపవాదనొందిన చంద్రుడును గొప్పవారినిచూచి యోర్వనిహంసలును తనయవయవాదులకు సాటిగావనినిరసించి క్రమముగా శంబర, లేడి అరి, చక్రవాకను పద్మ, తామరపద్మము కరి, యేనుగు వీటియొక్క శోభ తగునని యే నీశరీరమందగజ నిలిచెననగా శంబరారి మన్మథుడనెడు, పద్మ, పద్మమునకు కరి, ఏనుగువంటివాడవు గావున నీయందు నిలిచెనని భావము.

(62) అళిచూపు=మోవి:-అళి, తుమ్మెదను చూపులచేతనూ నళినాళిన్, పద్మములను పాదములచేతను అయ్యాళి నళినద్యుతిన్,అ తుమ్మెదయొక్కయు పద్మముయొక్కయు కాంతిని అ+అళి అయ్యాళి అయ్యాళినళినద్యుతిన్-ళి, అప్రయోజనమైన నళినద్యుతియనగా ననద్యుతిననియర్థము నన యనగా,చిగురు చిగురును మోవిచే గెల్చియని యన్వయము.అరుదుమోవిన్,అబ్బురమైన యధరముచేతను, గెల్చియనుక్రియ సర్వత్ర చేర్చుకొనవలయు. అహిన్, సర్పమును వేణిన్, జడచేతను హిమకర మహిమన్. చంద్రునియొక్క మహిమను ముఖముచేతను అయ్యాహి హిమకరలీలన్, అబ్బురమైన పిక్కలచేతను అనగా హి, అప్రయోజనమైన హిమకరలీల, మకర లీలయగును గావున దానినని యర్థము. అరిన్, చక్రమును కటిద్వయమున పిరుదులచేతను కరిరిపున్, సింహమును కౌనున నడుముచేతనుగెల్చి. అయ్యారి కరిరిపులను అప్రయోజకమైన కరిరిపులు కరిపులనిగాని కపులనిగాని చెప్పవలయును. కరిపులన్నను కపులన్నను ఏనుగులర్థము. కపయోర్కేభ వానరాః॥ అని రత్న॥ ఏనుగులనుఘనమైన యాన గరిమన్, నడకయొక్కగౌరవము

చేతను గెల్చియనియర్థము విరిగ, పుష్పమును మృదుత్వమునగ , శిరీషమార్దవముచేతను శార్వరిని, అంధతమసముగల రాత్రిని శార్వరం తమశ్లిష్టం అని శార్వరమస్యాస్తీతిశార్వరీ కుంతలములన్, శిరోజములచేతను గురుగతిగ, గొప్పకీర్తిచేత గెల్చి, జయించి గైకొనిన గ్రహించిన అట్టి, ఆ విరిశార్వరీవిలాసగ, విరియొక్కయు శార్వరియొక్కయు విలాసను విగతమైనరిగల శార్వరివిలాస, శార్వవిలాసయగును గాన శార్వవిలాసను శర్వసంబంధీ విలాసా శార్వవిలాసా ఈశ్వరవిలాసను సార్థకస్థితిని పొందచేయు అర్థసహితమైన స్థితి అనగా, సగమైనదానినిగా కృతార్థమైనదానినిగా జేయుచున్న సతిని నుతింతునని యర్థము.

(63) అసమాన=గాత—సమానరహితమైన తనువర్ణ, శరీరకాంతులయొక్క విసరంబు, వ్యాప్తమును దెలిపి, మధుర రసముగల వాక్యామృతమును దెలిపి భావాదివిలసనము, సాత్వికాదిభావ ప్రముఖముల నెఱిగించి, శయనస్త లాదుల జక్కపరచి, ప్రకాశింప బడుచున్న భూషణసమూహముల దెలియజేసి, నాగాది సర్పాది లేక గజాది కావ్య బంధములను గనుపరచి, సమస్త శాస్త్రల విశేషముల యొక్క మర్మములను దెలిపి, నిన్ను సాహిత్య. సహితస్య భావం సాహిత్యం, అనగా సాంగత్యసంకలితునిజేసి నీకు సర్వజ్ఞుడు ఈశ్వరుడనుపేరు తెచ్చిన గౌరి మమ్ము దయచేతజూచుగాతమని యర్థము.

మఱియు—

అసమానతను— అసమానత్వముచేత వర్ణ విసరము, అక్షర సమూహమును దెలిపి పిమ్మట వాచ్యములను వ్యంగ్యాదివిలాసములను, శయ్యాదికావ్యలక్షణములను, ఉపమాద్యలంకారములను నాగబంధాది చిత్రకవిత్వలక్షణములను సమస్తవిద్యా విశేషములను దెలిపి సాహిత్యవిద్యా ప్రవీణుని గావించి సర్వజ్ఞ సంజ్ఞయనగా సర్వ

ము దెలిపినవాడను పేరుదెచ్చిన గౌరి మమ్ము రక్షించగాత అనియు నర్థము.

(64) ఖగనదీనతులు కృపనన్గాంతుగాత అనుటచే ఇదిసాధ్యసమాసము ఖగనదీ,ఆకాశగంగాపరముగాను నతి,పార్వతిపరముగాను అర్థద్వయము. సుమనోనికరములకు దేవతలయొక్కసమూహమునకు అమృతసంపదనింపి,ఉదకసంపదను నింపియుని గంగా॥ మంచిమనస్సుగలవారలకు అమృతసంపద నింపి మోక్షసంపదనింపి యని పా॥ సుకుమారు సులెన్నగాను కుమారు,కుమారస్వామిని లసదురుస్ఫురణలచేత పోషించియని గంగా॥ సుకుమారులన్, గణపతిప్రభృతులననిగాని లేక ఈశ్వరునిచేత దహింపబడిన కుమారు మన్మథుని యొక్క లసత్, యోగ్యమైన స్ఫురణలన్, కాంతులను మఱలపోషించియనిగాని పా॥ కుమారోమాసుతే స్కందేయువరాజేశ్వవాచకే బాలేవరణవృక్షేచ॥ అనిరత్నమాల॥ గురుతరుల్, గొప్ప వృక్షములు దరిజేరన్, తీరము నాశ్రయింపగానని గాని తపోర్థమై శ్రేష్ఠతములు తీరమునాశ్రయింపగానని గాని గంగా॥ శ్రేష్ఠులు ప్రాపుగోరగానని పార్వతి పరము.

(65) ఇందు=నతి ఖగనది-పార్వతీ గంగలనెడు సరసులయందు, సరోవరములయందు నభిరతులన్, ఇష్టములను తేలు, పొందుచున్న మధుకరున్, తుమ్మెదను అనియు సరసులయందు, రసికుల యందు అభిరతులన్, సంగతులను పొందుచున్న మధుకరున్, మధు, విష్ణుప్రకరమందుగలవాడు మధుకరుడు, ఈశ్వరుడు బాణరూపమగువిష్ణువు కరమందు గలవాడనుట॥ చైత్రే వసంత మధుదు్రహదైత్య విశేషేషు పుంసి మధుశబ్దః॥ అనిరత్నమాల. లేక మధుకరధర్మము. ఈశ్వరునియందాపాదించబడినది గావున ఈశ్వరపరము నిగరణముగానైనను జెప్పవచ్చును. ఆపక్షమున మధుకర శబ్దము పుంలింగముగా (క్వచిదమహతోపి డుజ్గోస్యాత్) అను సూత్రముచేత ప్రయోగింప

బడినది. కాబట్టి మధుకరపరముగాను శివపరముగాను అర్థము సమానముగా చెప్పవలయును. పార్వతీపరముగాను గంగాపరముగాను అర్థద్వయమునకు భేదాధ్యవసాయము. ముఖపద్మమునందు పద్మమువంటి ముఖమునందు అని పార్వతీపక్షమున నుపమానోత్తరము. గంగాపక్షమున ముఖమువంటి పద్మమునందని యర్థము. సర్వత్ర ఈలాగుననే అర్థద్వయము నూహింపవలయును.

(66) మూడవ చరణమున వర శ్రీవర స్తోత్రయను నపుడు సీసమునందు (వర ప్రభూ) అని సంబుద్ధికావున ద్విత్వాక్షర పూర్వ వర్ణమైనను లఘువేయగుచున్నది. దండకమునందు వర, శ్రేష్ఠమైన అనివిశేషణము చేసి ఏకసమాసముగా నన్వయించవలెను. అప్పుడు గురువగుచున్నది. ॥గీతం॥ భవవినుతనామ వ్రజధామ ప్రదనభీమ। అని అప్పకవి.

(67) మూడవచరణమున ఘనయని సంబుద్ధి సీసమందును విశేషణము దండకమునందును చేయవలయును.

(70) దానిదానవ, గజాసురుని యొక్క దాన, భేదమునకు నిదాన, కారణమైనవాడా! దారువనీముని దారామనోరమ, దారుకావనమందలి మునిభార్యలయొక్క మనస్సులయందు విహరించువాడా!

(71) ఇదిమొదలు — 80 వరకు విష్ణువుయొక్క దశావతారములు క్రమముగా ప్రతిపద్యమందు నొక యర్థమును, శివపరముగా నొక యర్థమును చెప్పబడినవి.

ఈపద్యమందు దక్షయజ్ఞధ్వంసనము శివపరముగాను మత్స్యావతారము విష్ణుపరముగాను చెప్పబడినది. ।శివ॥ అతివినిద్రిత, విగతమైన నిద్రగల అనగా మిక్కిలి జాగరూకులయిన చతురాస్య, చతుః నాలుగైన ఆస్య, వాక్యములు అనగ నాలుగు వేదములు కలవారు ఋషులు వారియొక్క ఆగమంబుల, వేదమంత్రముల అనగా కట్టడి

చేత లేక చతుర, సమర్థమైన అస్య, వాక్యములుగల ప్రధానబొంధవాదులయొక్క, ఆగమంబుల రాకలచేత ఘనమహా హవకృతికర్మఠుండు- ఘన, గొప్పదియైన మహా, మహత్తరమయిన హవ, యజ్ఞముయొక్క కృతి, యత్నమందు కర్మఠుడు, కర్మశూరుడైనవాడు (కృతిస్తు యత్నే వర్గాఖ్యగణితేపినా) అనిరత్నమాల॥దక్షుడు దక్ష ప్రజాపతి ఉన్నత యశోధన జితాబ్జాళి సోమకుడు, ఉన్నత అధికమైన యశోధనముచేత జిత జయించబడిన అబ్జాళి పద్మసమూహమును సోమకుడు, చంద్రుడు గలవాడు. (సోమశబ్దమునకు స్వార్థమున కప్రత్యయము) ఇది దక్షునకు విశేషణము. మత్తతన్, మదముచేత పట్టికన్, కుమార్తెయగు దాక్షాయణిని మహితరననిధిని, ప్రేమాస్పదురాలిని దూరన్, నిందింపగా నీవు అంతన్ తెలిసి, తెలిసికొని ఉదగ్రద్రిమిాన, అత్యధికమైన రౌద్రరసము ఈనునట్లుగా వీరఖ్యాతిబూనినట్టి, వీరభద్రుడనుఖ్యాతినిబొందినట్టి అంగజాత్యుచితమహాచ్ఛక్తిచేన్-అంగజ,కుమారునియొక్క అత్యుచిత,అత్యుచితమైనమహాచ్ఛక్తిచేన్,గాత్రశరీరబలిమిచేత లేక అంగ, అవయవమందు జ, పుట్టిన అత్యుచితమైన మహాచ్ఛక్తిచేన్,మహాశక్తియైన కాళికాదేవిచేతను(వీరభద్రుడునుకాళికాదేవియును ఈశ్వర జటాజూటమువలన పుట్టినారని పురాణప్రసిద్ధము)వానిన్,ఆదక్షుని ఆహవభూమిన్, ఆయజ్ఞ వాకిటయందు ఉదారమహిమము అమరన్, ఒప్పునట్లుబలిజేసి, చంపి (ఇచటకుమారుని బలిమి సాధనము. దక్షయజ్ఞధ్వంసనమునకు కారణభూతుడీశ్వరుడేయని యభిప్రాయము.ని॥గంగా ధరోంధకరిపుఃక్రతుధ్వంసీ వృషధ్వజః అనిఅమరము)సుప్రసిద్ధాగమములన్, సు, భోగ్యమయిన ప్రసిద్ధ యశస్సుయొక్క ఆగమంబులన్ రాకఅనుబొందితివిగదా! రాజీవమూర్తివిభవ, పద్మమువంటిశరీరసంపత్తికలవాడా అని సంబుద్ధి.

విష్ణు॥ అతివినిద్రిత, మిక్కిలి గాఢనిద్రితుఁడైన చతురాస్య, బ్రహ్మ యొక్క ఆగమంబులఁ, వేదములను (అగమ స్స్వాగతౌ శాస్త్రే) అని రత్నమాల॥ ఘనమహాహవకృతికర్మఠుడు ఘన, ఘనమైన మహా; అధికమైన ఆహవ, యుద్ధముయొక్క కృతి, ప్రయత్నమందు కర్మఠుండు కర్మశూరుడు దక్షుడు, సమర్థుడు ఉన్నతయశోధనజితాబ్జాళి సోమకుడు సోమకాసురుడు మత్తతఁ బట్టి, పట్టుకొని మహిత రసనిధినిదూరఁ యోగ్యమైన సముద్రమును జొరగా నీవు అంత తెలిసికొని ఉద్యద్రౌద్రమీన వీరఖ్యాతిఁబూనినట్టి. ఉద్యత్, ప్రకాశమానమైన రౌద్ర, భయంకరమైన మీనవీర, మత్స్యశ్రేష్ఠమను ఖ్యాతిఁ, ప్రసిద్ధిని పూనినట్టి అంగజాత్యుచిత మహాచ్ఛక్తిచేఁ, శరీరమువలన పుట్టిన అత్యుచితమైన గొప్పశక్తిచేత అనగా ఆయుధములవలనగాక కేవల దేహబలము చేతననుట. వానిఁ, ఆసోమకుని ఆహవభూమిఁ, యుద్ధభూమియందు ఉదారమహిమమునఁ బలిజేసి, చంపి సుప్రసిద్ధాగమములఁ, మిక్కిలి ప్రసిద్ధములగు వేదములను బొందితివిగద. రాజీవమూర్తి, మత్స్యమూర్తి యనిసంబుద్ధి. విభవగిరిసుతాకాంత, వైభవమునకు గిరిసుతాకాంతుని వంటివాడా! విప్రార్తి పురనిశాంత, భానుసంకాశ, సూర్యసన్నిభమయిన తేజస్సుగలవాడా! మల్లేశ, మల్లయుద్ధముచేయువారు మల్లులు వారికి ప్రభువయినవాడా! కృష్ణావతారమున కంసప్రేరితుడయిన మల్లులను జయించిన వాడనుట. భవ, సత్త్రా మాత్రికుడా లేక మత్స్యకూర్మాది జన్మలు గలవాడా! భవసత్త్రా రుద్రగర్భప్రాప్తి సంసారజన్మము అని రత్నమాల॥ మహేశ, శ్రేష్ఠమయిన ఐశ్వర్యముగలవాడా (ఈశ ఐశ్వర్యే)

(72) శ॥ అమృతంబు కొఱకు సురాసురుల్గలశాంబునిధి మందరమున మథింప — నందు, ఆ కలశాంబునిధియందు సర్వపలాశసింహ విహంగేంద్ర శార్దూల పున్నాగ సంచయంబుతోన, సర్వ

సమస్తమైన పలాశసింహ, రాక్షస శ్రేష్ఠులయొక్కయు విహంగేంద్ర శార్దూల, దిక్పాలక (శ్రేష్ఠులయొక్కయు పున్నాగ, పురుష శ్రేష్ఠులు అనగా మనుష్యులయొక్కయు సమూహముతోనే ఇది ఏవార్థకము. విస్ఫురణంబుదొలగి సుస్థిర, భూమి మహాకంఠినియనుంగగన్, మహా ఆ కంఠి, దుఃఖసముద్రమునందు మునిగిపోవునట్లుగా (అకారస్తుపదే భావే పరితాపే పితామహే) అని రత్నమాల॥ విషము అముత్కర మయి, అనంతోపకరమై వెలయగా నీవ, నీవే కూర్మిన్, దయచేత వరాకృతిన, శ్రేష్ఠమయిన ఆకృతిన అనగా విషమునాహరించుటకు యోగ్యమైన రూపముచేత విస్ఫురద్ఘనతన్, పరికాశమానమైన గౌర వము గలుగుటచేత ఎత్తి, విషమును యెత్తి బుధులు గడుసుతింప కంఠభూషణముగ, కంఠమందుఅలంకారముగా గుదుపర్వవ? శ్రీకూ ర్మదార్ఢ్య. ఆదికూర్మమువంటి దార్ఢ్యముగలవాడా! యని సంబుద్ధి.

విష్ణు॥ అందున్, పర్వతమందలి సర్వపలాశ. సమస్తవృక్షముల యొక్కయు సింహ,సింహములయొక్కయు విహంగేద్రపక్షులయొక్క యు శార్దూల, పులులయొక్కయు పున్నాగ, పురుష గజముల యొ క్కయు సమూహముతోన్ అవి, పర్వతము అనగా మందరము. (అవిశ్శైలే రవౌమేష) అని అమరము. స్ఫురణంబు దొలగి సుస్థిర, మిక్కిలిస్థిరమైన మహాసముద్రమందు మునుగగా విషమము, వైష మ్యము అనగా అమృతోత్పాదనమునకు వైఫల్యము ఉత్కరమయి వెలయగా కూర్మివర, తాబేటియొక్క ఆకృతివంటి యాకృతి చేత నీవు అవిన్, పర్వతమును స్ఫురద్ఘనతన్ ఎత్తి బుధులు కంఠ భూషణ ముగా స్తవముజేయగా కుదురుపర్వవ యథా పూర్వకముగా పర్వత మునునిలుపవా నిలిపితివనుట భగవంతుని నుతించుటయే కంఠములకు భూషణ మనిభావము. శ్రీకూర్మ! సంబోధనము దార్ఢ్యగిరిసుతాకాం

త, దార్ఢ్యము నకునికిసుతా కాంతునివంటివాడా! తక్కిన విశేషణములు పూర్వమువలెనె యూహింపవలయు.

(73) మున్ను అద్రిన్, ఇంద్రకీలపర్వతమునందు ధృతిన్, నిఖలశత్రుసంహారమునకు పాశుపతాస్త్రలాభమగునను సంతోషముచేత లేక ధైర్యముచేత అలభూర్యక్షుడు-వల, పద్మమువలె నిర్మలశమజ్జ్ఞానలోచనయుక్తుడు (దః) లలితయోగభేదః భూరి, విశాలమైన అక్షుడు. నేత్రములు కలవాడు ఉరురుచిః ఉరు=ఉరు, గొప్పదియగు రుచి, కాంతిచేత శుచి, అగ్నివంటివాడు ధనంజయుడు, అర్జునుడు సుస్థిరమతిన్, మిక్కిలిస్థిరమైనమనస్సును వాంఛ, అస్త్రాభిలాష చుట్టగ, చుట్టగా ఆశచుట్టుకొని పెనగొనగాననుట. ఓ శ్రీభుజంగదామోదర, శ్రీ, శోభాయుక్తమైన భుజంగదామ, సర్పదామము ఉదరమందుకలవాడా! సుగుణసంగతుడా! యనిగాని త్రిగుణసంగతుడా యనిగాని సంబుద్ధి. గోగతుల్-గో, బాణముయొక్క గతుల్, ప్రయోగోపసంహారాది రీతులను సమకూర్పుమా, సతీవరా. అని సురలు సంభ్రమత దనరునట్లు (నివాతకవచకాలకేయాది రాక్షసోపద్రవనివారణమునకు కారణముగావున) బరగన్, ఒప్పగా అర్జునుడు తపస్సుచేయగాననుట. నీవు ఆకోలన్, ఆ బాణమును ఘాతుకస్థితిన్, కిరాతరూపముచేత కొంతకలననెఱపి, కొంత యుద్ధముచేసి అబలుడనక, అస్త్రధారణమునకసమర్థుడనక ఆశరదానమును ఆచరింపవా ఆచరించితివనుట. భూదారరూప=భూ, చంద్రునివలె ఉదారమైనరూపము గలవాడా (భుశ్శంభా ధాతకిందానా) అనిరత్నమాల,

విష్ణు॥ అద్రిధృతిన్' పర్వతసదృశ స్థైర్యముచేత అలభూర్యక్షుడు, పరిసిద్ధుడై నహిరణ్యాక్షుడు, భూరిశబ్దము హిరణ్యపర్యాయము. ఉరురుచి, గొప్పతేజస్సుచేత అనగా పరాక్రమముచేత శుచి, అనాహతమైన ధనంజయుడు, అగ్నివంటివాడు (శుచిశ్శుద్ధేఽనుపహతేష్వా

పాథేశుద్ధమంత్రిణి, అనిరత్న. సుస్థిరా, భూమిని మతి వాంఛా భూ
లోకమును చెరుపవలెనను దుష్టవాంఛ చేతచుట్టగ చుట్టగా సురలుస
భ్రమతా, భయముచేత ఓ శ్రీభుజంగదామోదరా! గుణసంగ! యని
స్థ్రుము. ఋ. మాగోగతుల్ సమకూర్ప మాస్వర్గసంగతులను అనిగోశ
బ్రును స్వర్గవాచకము పాతాళము నుండి భూమినిచాపగుట్టవలె చుట్టు
చుండ స్వర్గలోకమువరకు వ్యాపించి దానినికూడా చుట్టుచున్నదను
ట. (ఇచ్చటసమకూర్ప హాలవసానముగనుక ప్రార్థనార్థక మధ్యమ
పురుషైకవచనము నస్యలోపము వైకల్పికము) మాసతీవ, రలక్ష్మీవరా!
అనితనరా, ఒప్పగా పరగ నీవు ఆకోలవర, ప్రసిద్ధమైనకిటి శ్రే
ష్ఠముయొక్క లీలా. విలాసను అనగా రూపమును గైకొని ఆశరదా
నము, రాక్షసచ్ఛేదనమును ఆచరింపవా? వరాహరూపమున హిర
ణ్యాక్షుని సంహరించినావనుట— భూదారరూప, కిటిరూపధారి సు
గుణములకు గిరిసుతాకాంతుని వంటివాడా! కపమ వెనుకటివలె ని,
కోలఃపోత్రి కిరిః కిటి యనియమరము.

(74) శివ॥ శ్రీనరసింహమూర్తీ ఆశరభాకార కేసరివైరివై
ప్రసిద్ధమైన శరభాకారముకలసింహశత్రువైన కృత, చేయబడిన
విక్రమక్రియోన్నతిని హరించినట్టి గురుశౌర్యధుర్యునిన్ను దలచెదన
నిక్రియ. ఈశ్వరుడు శరభావతారమెత్తి నృసింహావతారమునుపసంహ
రించెనని స్కాంద ప్రసిద్ధము.

విష్ణు॥ ఆశరభాకార కేసరీ, ప్రసిద్ధమైన శర, రెల్లుయొక్క భా,
కాంతియొక్క ఆకారముగల అనగా తెల్లనైన కేసరీ, మెడమీదజూ
లుకలవానిని వైరివైకృతవిక్రమక్రియోన్నతిహరించినట్టి వైరి, శత్రు
వులయొక్క హిరణ్యాకశ్యపసహోయులయొక్క యనుట. వైకృత, వికృత
సంబంధమైన అనగాభీభత్సరస సంబంధి విక్రమక్రియోన్నతినిహరిం
న గురుశౌర్యధుర్యు శ్రీనరసింహమూర్తీ నిన్ను తలతుమనిక్రియ

అనింద్యమైనచరితకు గిరిసుతాకాంతుని వంటివాడా, కడమవెనకటి వలె,(భీభత్సరోగి దూషూపా వికృతశ్చాఘ) అనిరత్నమాల.

ఇందుమూడవ చరణమున శవర్ణ సవర్ణములకు ప్రాసమైత్రి పూర్వకవి సమ్మతము,

(75)శివ॥ స్వక తేజమునన్,స్వకీయమైన కాంతిచేతను తపస్తేజోమూర్తి వశిష్ఠతిచేత సహస్రకరుండు, బాణాసురుడు బలి,బలవంతుడు, తపోద్రవిణప్రధానవైభవతగనన్ =తపోద్రవిణ, తపోబమేలేకతపోధనమేప్రధాన,ముఖ్యమైన వైభవము గలవాడగుటచేత తనరగాఅనగాతపస్సుజేయగా(ద్రవిణంగేహవిత్తేపరాక్రమే) అనిరత్న.ఎలిమితోన్ పుండరీకమృగ, వ్యాఘ్రముయొక్క అజిన,చర్మధారణము మొదలైన వేషమ్మునుధరించి వర్ణితవర్ణివై,వర్ణింపబడిన శరీరకాంతులు గలవాడవై వానిన్, ఆబాణుని విపులమైన సద్భక్తిచేత నీవు అపుడొసగిన నుతిమగు స్తోత్రరూపమైన ఒకటిరెండు పదంబులనె సుప్రీజంతాది వాక్యములచేతనే మెచ్చికోని (బాణునికోరిక) ఘనవిగ్రహ కూర్రకలినబావ, ఘనమైనవిరోధులయొక్క క్రూరవ్యాపారమును నివారించుటకు మనోజ్ఞపదముఐ నామహాతలమున మనోజ్ఞస్థానమైన యానివాసభూమియందు ప్రధానగరిమిచేత నిలుమూ, నిలువుమూ ఓహర! అనుచుదగనొక్కి వేడిన, మిక్కిలిప్రార్థింపగా అట్ల, ఆప్రకారము వానిగాచియుంటివి గద. త్రివిక్రమ, ఘూడ్దైన నేత్రములయొక్క క్రమముగలవాడా? పవిత్ర! అని సంబుద్ధి.

విష్ణు॥ స్వకతేజమున, స్వప్రతాపముచేత సహస్ర కరుండు, సూర్యుడైనవాడు బలి, బలిచక్రవర్తిన్ తపస్సు ధనముగాగల ఋషులయొక్క ముఖ్యవైభవముకలుగుట తనరన్, ఇష్టంబు దీర్పగన్ యజ్ఞము సేయుచుండగా పుండరీక మృగాజినాది వేషమును దాల్చి

పుండరీక, శ్వేతచ్ఛత్రము మృగాజిన, కృష్ణాజినము మొదలగు వేష
ములను పూని ధరించి వర్ణితవర్ణనై, వర్ణింపబడిన బ్రహ్మచారివై
విపులన్, భూమిని భక్తిచేత నీకపుడొసగిన స్తోత్రమైన ఒకటి
రెండడుగులు మాత్రముననే మెచ్చికొని,గ్రహించి ఘనమైన పిదప
నా, దేహము యొక్క క్రూర వ్యాపారముయొక్క అనగా లోకాతీత
మైన త్రివిక్రమరూపముచేత పాపహార మనోజ్ఞపదమున, పాతా
ళము హరించునట్టి సుందరమైన పాదముచేత ఆ పాతా
ళమందు నిలుమా యనుచు నొక్కి, పాదముచేత త్రొక్కి యనుట.
వేసినయట్లు, బలినిన్ను గోరినరీతిని వానిగాచి యుంటివిగద. పాతాళ
మున వాని గృహాంగణమున గని పెట్టియుంటివనుట. త్రివిక్రమ! పవి
త్రగిరిసుతా కాంత, పవిత్రమునకు గిరిసుతా కాంతునివంటివాడా!
యని సంబుద్ధి.

(76) శివ॥ భృగు, ఓ ఈశ్వరుడా! యని సంబుద్ధి ని॥ భృగుర్హరౌ శ్రీ
గురౌ శంభౌ జమదగ్ని ప్రతాపయోః॥ అనిరత్నమాల రామమూర్తి.
మనోహరమైన మూర్తిగలవాడా! నీకు అగణితముగన్ గురుద్రో
హంబు సేయన్, గొప్పఅపకారము సేయుటకు క్రూరమౌనిజ ఘన
గోత్రతి క్రూర, క్రూరులైనమౌని దారుకావన మునులవలన జ, పుట్టిన
ఘనగోత్రతి, ఘనవాక్సముదాయము అనగా వేద మంత్రములు
రేపన్ ప్రేరణముచేయగాచాలకట్టల్క రాగన్ (వారణరాజశార్దూలురు
రాగాననుట.) వర్మఘటనము, కవచసంఘటనము ఆనన్: పొందు
టకు అనిర్కృతవీర్యసంజని మహావారణరాజ శార్దూలురన్, తిరస్క
రింపబడని పరాక్రమముయొక్క ఉత్పత్తిగల గజశ్రేష్ఠ శార్దూలరూ
పకులగు రాక్షసులను పరశూరులన్, పరవీరులను నియుద్ధమునన్,
బాహుయుద్ధమునందు (నియుద్ధం బాహుయుద్ధే స్యాత్) అని యమ

గను. చేతఁబట్టుకొని త్రుంచి వారి యంగజములన్, అవయవ జనిత ములైన చర్మములను ధృతిన్, సంతోషముచేత తాల్చి, కన్నవారి ఋణముదీర్పవే? చూచినవారికి నేత్రపర్వ మొనర్పవే ఒనర్చితివనుట. శివద్రోహులైన దారుకావన మునులు వేదమంత్రముల వలన గజాసుర వ్యాఘ్రాసురుల నుత్పాదించి పంపగా శివుడు వారినిబట్టి చీల్చి వారిచర్మములను కవచముగ ధరించి నాడనుట పురాణప్రసిద్ధము.

విష్ణుభక్తుఁడు రామమూర్తి! పరశురామమూర్తీ! నీకు గురుద్రోహంబు సేయగన్, పితృద్రోహ మొనర్పగా క్రూరమా నిజ, స్వకీయమైన ఘనమైన గోత్రిని, బాణసముదాయము ప్రేరణ సేయగా (గోత్రతోన్నృపభే చందే త్రవాణ్యాదిగ్ధేనుషు స్త్రియామ్। ద్వయోస్తురశ్మిదృగ్బాణ స్వర్గవజ్రాంబులోమసు॥ అని రత్నమాల) చాలకిట్టల్కరాన్ కని పొంద కోపమునుపొందియనుటయుద్ధమున వర్మఘటనమానసని ఇది ప్రతిజ్ఞావాక్యము. కృతవీర్యసంజని మహావారణ రాజ శార్దూలురన్, కృతవీర్య మహారాజువలనసమ్యగ్జన్మముగలమహాత్తరులైన అష్టులేని రాజ శ్రేష్ఠులను కార్తవీర్యార్జునాదిశత్రువు ననుట. పటుశూరులన త్రెవ్వఢిచేన్ పరశు, గండ్రగొడ్డలియొక్క ఉరుప్రౌఢి, గొప్ప ప్రౌఢిమచేత పట్టి శిరములు కరములుత్రుంచి వారియంగజములన్, రక్తముల చేత కన్నవారిఋణముదీర్పవే? పితృఋణమునుదీర్చితివనుట. కార్తవీర్యార్జునాదుల రక్తధారలచేత పితృతర్పణము జేసితివనుట. ధృతిదాల్చి స్థైర్యమవలంబించియని వెనుక కన్వయము. ఉదీర్ణశౌర్యమునకు గిరిసుతాకాంతుని వంటివాడా! కడమ వెనుకటివలె.

(77) శివ॥ అమరస్ సానుజభూమిజమును, సాను పర్వతము మీది సమమైన భూమియందు (స్నుఃప్రస్థ స్సానురస్త్రియామ్మనియమరము) జ, పుట్టిన భూమిజమును, వృక్షములుకలదానిని లేక అమర సానుజ భూమిజమును, దేవతలయొక్క పర్వతప్రదేశము మేరుపర్వత

ప్రదేశము దానియందు పుట్టిన భూమిజమును వృక్షములుకలదానిని అనగా కల్పవృక్షములుకలదానిని నీనగధామంక్రమంబును,నీయొక్క-నగ, రజతాద్రియొక్క- ధామ, కాంతులయొక్క- క్రమంబును,రీతిని లేక పర్వతమైన గృహముయొక్క-రీతిని దశాననుడు కని(ధామజ ... ప్రభాస్థాన ప్రభావసుఖసద్మసు అనిరత్న) వంచనర్ కపటము చే ఆసుదంత సంతతిని ప్రసిద్ధమయిన సు,లెస్సైన దంతసంతతిని, పర్వత కటకములుకలదానిని అనగా పర్వతనితంబములు కలదానిని ఆరజతాద్రినను. గ్రహించి పూన్కి-చేత్ ఎత్తినర్,ఎత్తగా ఆధరాధరచరవీరవరుగని, ఆపర్వతము యొక్క- క్రిందిప్రదేశమందు చరించుచున్న వీరరుని కని, దివ్యదృష్టివలన కనుగొని సత్పదమున నిల్పి, యోగ్యమయిన పాదముచేత పర్వతమునుద్రొక్కి- వానినిదానియడుగున నిలిపినాడనుట. మహా ఆ కంధిర్ దుఃఖసముద్రమునందు నెరయ కట్టడసేసి, బంధించిలేకఆజ్ఞచేసిశరణన్నయలవిభీషణునిఆభయంకరుని (లోకములకు భయముకలుగునట్లు పర్వతము క్రిందనుండి ధ్వని చేనాడని ప్రసిద్ధము.) పోర్చి రణకారణమున, అట్టి ధ్వనికారణమున (రణోస్త్రీయుధినాధ్వనౌ అనిరత్న) రావణసంజ్ఞ నొంపందగావించి రావణుడనుపేరుపెట్టి॥ స్వస్థలికిర్,లంకకు అంపి, పంపి భువి జననార్య కిర్తిబొందవే-భువి,భూమియందు జ,పుట్టిన నవ, నూత్నమైన ఆర్య పూజ్యమయినకీర్తినిబొందితివని యర్థము. రామచంద్రసంపూజ్య విభవ రామచంద్రునివంటి మిక్కిలి పూజ్యమైన వైభవముగలవాడా! అని సంబుద్ధి.

విష్ణు॥ అమరర్ సానుజభూమిజ-అనుజ,తమ్మునితోను భూమిజ భూపుత్రితోను కూడియున్నవాడా!ఇదిరామచంద్రునకు విశేషణము ను పూర్వమందు నీనగధామక్రమంబును-నగ, వృక్షములకు ధామ,నివాసమైన అరణ్యమందలిక్రమంబును,పాదసంచారమును(క్రమ

పాద విక్షేపే యని ధాతువు) దారలీలన్,సీతయొక్క విలాసమున్న దశాననుడు కని, చూచి ఆసుదంత సంతతిన్ యోగ్యమయిన దంతముల సముదాయముకలదానిని సీతననుట.వంచనచేత గ్రహించి తన దుష్పురము జేరగా ఎస్త్రైనపూన్కిన్, విడువని ప్రయత్నముచేత, ఆధరాధరిచరవీరవరు గని, నగచరవీరుండైన సుగ్రీవునిజూచి సత్పదమున నిల్పి, సదుద్యోగమునసిల్పి (వానరరాజ్యమునకు పట్టముగట్టి)మహాకంధిన్, మహాసముద్రమును నెరయన్,మిక్కిలి కట్టడిజేసి,బంధించి శరణన్న విభీషణుడనువానిని బ్రోచి రణకారణమున, యుద్ధకారణమున రావణ సంజ్ఞం బెంపందగావించి, రావణుడను నామము నాశమొంద జేసి (పెంపుఅనగా నాశనమునకును వృద్ధికినిపేరు.)బంధు వర్గముతోగూడ స్వపృష్ఠలికిన్ ,స్వర్గమునకు అంపి భువిజన్,సీతనుఅవార్యకీర్తిన్(ఇదిసీతకు విశేషణము) బొందితివనుట. సంపూజ్యవిభవమునకు గిరిసుతాకాంతుని వంటివాడా! కడమ వెన్నుకిటివలె.

(78) శివ॥ అతులితాస్వాదిత హాలాహల-కరకమల, కరమందు లేడిగలవాడా బలభద్రదనిర్మలశరీర, బలరాముని వంటి తెల్లనిశరీరము గ ల వా డా ! నన్ను సలీలన్ సత్కరుణాకటాక్షదృక్కలనన్ కుమారుగన్నయటుల, కుమారుని లేక కుమారస్వామిని చూచినటుల కనుము, చూడుము.పుణ్యాస్తులులు చూడన్, చూడను దేవతా దర్శనమును దర్శింపన్, చూడను. నేను అస్ఫుటక్రిమతన్ సలిపినట్టి దేవరకృతిగాగ, సత్కృతియగునట్లు జన్మసాఫల్య మొనర్చుమని యన్వయము.

విష్ణు॥ అతులితాస్వాదితహాలా, సమానరహిత మగునట్లుగా అనుభవించబడిన మద్యము గలవాడా! హాలకరకమల, కరకమలమందు హాలము అనగా నాగలి గలవాడా. బలభద్ర! నిర్మలశరీర! ముసలీ!సంబుద్ధులు.నన్ను కుమారుని చూచినటుల కను,చూడుము.తొల్లి

సత్పుణ్యాస్త్రులులుజూడఁగ తీర్థయాత్రలు సేవించుటకును సరస్వతీనదిని భజించుటకును అందు, ఆయాత్రలయందు అమందమగునట్లు సురశ్రేష్ఠ బృందమును చూచుటకును అనేకః పాపరహితమైనస్ఫుటమైన క్రమతనలిపినట్టిదేవర, పాదసంచారము కలుగుటనుచేసినట్టి దేవర! సంబుద్ధి. కృతిగాఁగా కృతార్థుడనగునట్లు పుట్టువునకు ఫలమొసయుతే యుమని యర్థము. వరలలితరూపమునకు గిరిసుతా కాంతుని వంటి వాడా అనగా తెల్లనివాడాయనుట. ఇడమ వెనుకటివలె.

(79) శివ॥ ఘనదారుకావనమును ముఖ్యకుల, ఘనమైనదారుకావనమందలిమునిశ్రేష్టులయొక్క కాంత, మనోజ్ఞమైన లసమాన, ఒప్పిదమైన మహిమలఁగ గలంపఁగ,కలచివేయుటకు హితమతిఁగ, హితమైనమనస్సుచేత శ్రీశుని, లక్ష్మీనాథుని అతివఁగ సద్వేశీథరాకృతిఁగ మాధుకరాకృతిగను. తుమ్మెదలవంటిరూపముగలదానినిగానుఅనగా సౌందర్యయౌవనములుగలస్త్రీనిగాననుట. కావించి నిసర్గస్థితిఁగ,నైసర్గస్థితిచేత వరలఁగ, వరలుటకుపనిచి, మునులకడకుబనిపి కా మునిగదిమ లభగింపవా? కుచ్చితమునులయొక్క గౌరవము లనుభంగ పెట్టవా? భంగపెట్టితివనుట. అంతట, మునులతపోభంగమైనపిమ్మట అతసిమహాజగన్మోహనా కృతిగొని,ఆవిష్ణువుయొక్క దివ్యసౌందర్య యువతీరూపమును గ్రహించి నీవు రమించి కనిన సాత్వికవిలాసఁ స్తంభపరిశయనోమాంచాదులచేత ఒప్పులసత్ప్రబుద్ధఁగ ప్రకృష్టమైనబుద్ధిశాలిని లేక విద్వాంసుని నిఁగ నుతింతును. ఉమాధీశ! నిత్యవిభవ! యనిసంబుద్ధులు.

విష్ణు॥ దారుకావనముని ముఖ్యులయొక్క కాంతల, కులస్త్రీలయొక్కసమాన,గర్వ సహితమైన(మానస్త్రీసనాకోపభేదే గర్వేచిత్తోన్నతావపి అనిరత్నమాల) మహిమలఁగ, పాతివ్రత్యమహిమలను కలచుటకు హితమతి మైన శ్రీఈశుని, ఈశ్వ

రుని అతివసద్వేషభరాకృతిన్, మిక్కివసించుచున్న. దివ్యనగ్న ప్రవాహాఘారముయొక్క ఆకృతికలవానిని. మాధుకరాకృతిగన్ భిక్షకుని వంటియాకారము గలవానినిగా కావించి కామునిగరిమలభంగింపన్, మన్మథవిలాసలచేత భంగపెట్టకు వానిన్, ఆమాధుకరస్వరూపుడైన ఈశ్వరుని సర్గస్థితి సంతోషస్థితి వరలబనిచి అంతట, మునిస్త్రీల పాతివ్రత్యముభంగించినపిమ్మట(సర్గోనిశ్చయనిర్మోకస్వభావాధ్యాయసృష్టిషు. ఉత్సాహత్యాగయోశ్చాథ అనిరత్న) అతనిన్, ఆఈశ్వరుని మహాజగన్మోహనాకృతిగాని నీవు జగన్మోహకరమైనస్త్రీరూపముగ్రహించి రమించి కనిన, ప్రసవించిన సాత్వికవిలాస నొప్పులసత్ప్రబుద్ధునిన్, సత్వగుణ ప్రధానుడైన ప్రకృష్టబుద్ధదేవుని నుతింతున్. మాధీశ. లక్ష్మీనాథా. నిత్యవిభవము నను గిరిసుతాకాంతునివంటివాడా కడమనుగమము॥ త్రిషుస్యాద్బుధితే బుద్ధం విద్వత్సుగతయోః పుమాన్ అనిరత్న) ఉభయత్రఈయుద్ధములకునిదర్శనమువిద్వత్కల్పా మృతముద్వితీయాశ్వాసము నందు.—

సీ॥ "వరతపోమహిమచే వనితా పతివ్రత గరిమచే నిజవివే
కంబుమాని। తనునిజా శ్రితులనింద లొనర్చుదారుకావన మునీశ్వరుల
గర్వంబడంచ। దామాధుకరుడయి తామరసాక్షుని భువనమోహిని
యగు పొలతిజేసి, తన్మునిసతుల తత్తపసుల యతులితవ్రత భంగ
ములొనర్చిచతురమతిని॥గీ॥సురలపూజ్యతదక్కించితరుణియైన।హరిని
రమియించి బౌద్ధునుద్ధుర మహాత్మ్వ। పోషితత్రిలోకు బుట్టించిపొలుపు
గాంచె।నిదియెరుంగ వెదక్షులోకేశ్వరుండుఅనిస్కాందమునకు తెలుగు.

(80) శివ॥ తురంగపుంగవము. తురంగమైనపుంగవము వృషభమని కర్మధారయము. తతకరాసిజ్వాలత్ వ్యాప్తమయిన కరమందలి ఖడ్గముయొక్కఅని (శూలం వజ్రంచఖడ్గం పరశుమభయదం దక్షభాగేవహంతమ్మని యున్నది) ఆయతివిస్తారమయిన స్థిరమయినగొ

రఫుణాఅమలుణా కలికిమూర్తిణా సుందరమయినమూర్తి ని నిన్నుదలంతు నని యర్థము. కలికియొప్పిదంబు కాంతయయ్యోననినిఘంటువు. కలికి పెర న్నెఱులింద్రదశిలల యందమూజూపు అనివసుచరిత్రము.

విష్ణు॥ తురంగపుంగవఅశ్వశ్రేష్టము యొక్క (పుంగవాదులు త్తర పదవాచ్యములయి [శ్రేష్ఠార్థమునిచ్చును) ఆయతిస్థిర గౌరవుణా ఆయతి రాగలకాలమందు (ఆయతిస్యాద్దీర్ఘతాయాం[ప్రభావాగామికాలయోః అని రత్నమాల) కలికి మూర్తి, కలికి స్వరూపకు ని నిన్ను దలంతునని సంబంధము. ఆమోదరూప, ఆనందస్వరూపమునకు గిరిసుతా కాంతుని వంటివాడా! కడమ వెనుకటివలె.

(81) శివ॥ శ్రీసతి శోభాయుక్తురాలయిన సతి, పార్వతి బాద లు నేర్పునణా. ఉమామదవతి, పార్వతి అవ్యయాత్మ అక్షయ స్వరూపుడాయని సంబుద్ధి.

విష్ణు॥ [శ్రీసతి, లక్ష్మీదేవి మామదవతిణా, లక్ష్మీదేవిని బాద లునేర్పున ముద్దాను అని అన్వయము. అవ్యయాత్మమునకు అక్షయ స్వరూపమునకు గిరిసుతా కాంతుని వంటివాడా. విష్వక్పురనిశాంత, భానుసంకాశ, సూర్యసన్నిభమయిన తేజస్వరూపీ మల్లేశ, మల్లులలో శ్రేష్టుడా! మల్లయుద్ధనైపుణ్యము గలవాడనుట. భవ, సత్తా మాత్రుడా మహేశ మహైశ్వర్యముగలవాడా! సంబుద్ధులు.

(82) మనస్త్రోజ్జే నేత్యత్ర మనోజ్ఞస్య ఇనయితి మనస్త్రనః పద్మం వికాసం కర్తుం ఇన, సూర్యసన్నిభ యితి సంబుద్ధి.

(83) సుఖోపదేశం కురుష్వేత్యత్ర విషయ సుఖస్య అనిత్య త్వేనదుఃఖోత్తరత్వేనచ తదుపేక్ష్యసుఖంబ్రహ్మేతి బ్రహ్మపర్యం తాను ధావనం కార్యమితి ధ్యేయం.

(84) హ. యితిసంతా. పాకే అవ్వయం.

13258